# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | బుధవారం | 01-10-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక200 | పేజీలు: 4 | వెల: రూ.1/-





## ఎల్లుండి మాంసం, మద్యం బంద్

దసరా పండుగ వేళ (అక్టోబర్ 2) హైదరాబాద్ లో మాంసం, మద్యం బంద్ కానుంది. అదే రోజున గాంధీ జయంతి రావడంతో వీటిపై నిషేధం ఉండనుంది. ఆ రోజున నగరవ్యాప్తంగా మాంసం విక్రయాలపై సంపూర్ణ నిషేధం విధిస్తున్నట్లు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ఉత్తర్వులు జారీ చేశారు

### ప్రాజెక్టు ఎత్తు పెంపును ఎట్టిపరిస్థితుల్లోనూ

# అడ్డుకుంటాం

## రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

- ఆలమట్టిపై కేటీఆర్ అబద్ధాలు మాట్లాడుతున్నారని మంత్రి ఉత్తమ్ విమర్శ
- న్యాయపోరాటం కోసం సుప్రీంకోర్టులో పిటిషన్ వేస్తామని వెల్లడి
- ఆలమట్టిపై కేటీఆర్‌వి పిచ్చి మాటలు
- రాష్ట్ర ప్రభుత్వం ఒకేసారి రెండు కీలక అంశాలపై దృష్టి సారించింది
- రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలు సమస్యను పరిష్కరించేందుకు కేంద్రంతో చర్చలు



**రాష్ట్ర ప్రభుత్వం ఒకేసారి రెండు కీలక అంశాలపై దృష్టి సారించింది. ఓవైపు ఆలమట్టి ప్రాజెక్టు ఎత్తు పెంపును న్యాయపరంగా అడ్డుకునేందుకు సిద్ధమవుతూనే, మరోవైపు రాష్ట్ర రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలు సమస్యను పరిష్కరించేందుకు కేంద్రంతో చర్చలకు ఉపక్రమించింది. ఈ రెండు అంశాలపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ వైఖరిని స్పష్టం చేశారు.**

హైదరాబాద్,సెప్టెంబర్30,(నిజం చెపుతాం)
ఆలమట్టి ప్రాజెక్టుపై మాజీ మంత్రి కేటీఆర్ చేస్తున్న వ్యాఖ్యలను ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. కేటీఆర్ కేవలం రాజకీయ లబ్ధి కోసమే పిచ్చి మాటలు మాట్లాడుతూ, అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఆలమట్టి డ్యామ్ ఎత్తు పెంచవద్దని ఇప్పటికే సుప్రీంకోర్టు స్టే ఇచ్చిందని గుర్తుచేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రాజెక్టు ఎత్తు పెరగకుండా అడ్డుకుంటామని, ఇందుకోసం సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయనున్నామని తెలిపారు. ఈ కేసులో వాదనలు వినిపించేందుకు సీనియర్ న్యాయవాది వైద్యనాథన్‌ను నియమించినట్లు వెల్లడించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నదీ జలాల విషయంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని, కాంగ్రెస్ హయాంలోనే రాష్ట్రానికి న్యాయం చేకూరిందని ఆయన అన్నారు.మరోవైపు, రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు సమస్యపై చర్చించేందుకు తాను మంగళవారం ఉదయం ఢిల్లీకి వెళ్తున్నట్లు ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ సీజన్‌లో రాష్ట్రంలో సుమారు 80 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి అవుతుందని అంచనా వేయగా, కేంద్రం కేవలం 52 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణకు మాత్రమే అనుమతి ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. మిగిలిన 28 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కూడా కేంద్రమే కొనుగోలు చేయాలని కోరతామన్నారు.ం



### హైదరాబాద్‌కు

## కొత్త పోలీస్ బాస్

### బాధ్యతలు స్వీకరించిన వీసీ సజ్జనార్

- నాలుగేళ్లుగా ఆర్టీసీ ఎండీగా పనిచేసిన సజ్జనార్
- హెూంశాఖ ముఖ్య కార్యదర్శిగా బదిలీ అయిన సీవీ ఆనంద్
- ఆనంద్ నుంచి అధికారికంగా బాధ్యతలు అందుకున్న సజ్జనార్

హైదరాబాద్,సెప్టెంబర్30,(నిజం చెపుతాం)
హైదరాబాద్ నగర నూతన పోలీస్ కమిషనర్‌గా సీనియర్ ఐపీఎస్ అధికారి వీసీ సజ్జనార్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. నగర పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, ఇప్పటివరకు సీపీగా ఉన్న సీవీ ఆనంద్ నుంచి ఆయన అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.గత నాలుగేళ్లుగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న సజ్జనార్, సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ పోలీస్ శాఖలో కీలక బాధ్యతలు చేపట్టారు.



### మహారాష్ట్రలో వానల

## బీభత్సం

- మహారాష్ట్రను ముంచెత్తిన కుండపోత వర్షాలు
- మూడు రోజుల్లో 11 మంది మృతి
- సురక్షిత ప్రాంతాలకు 41 వేల మంది తరలింపు

సెప్టెంబర్30,(నిజం చెపుతాం)
మహారాష్ట్రను భారీ వర్షాలు, వరదలు ముంచెత్తాయి. గత మూడు రోజులుగా కురుస్తున్న కుండపోత వానలకు రాష్ట్రం అతలాకుతలమవుతోంది. ఈ ప్రకృతి విపత్తు కారణంగా రాష్ట్రవ్యాప్తంగా 11 మంది ప్రాణాలు కోల్పోగా, 41 వేల మందికి పైగా నిరాశ్రయులయ్యారు. ముంబై, థాణె, మరత్వాడా ప్రాంతాల్లో జనజీవనం పూర్తిగా స్తంభించింది.ఈ నెల 27 నుంచి 29 వరకు జరిగిన వేర్వేరు ఘటనల్లో ఈ మరణాలు సంభవించాయి. శుక్రవారం ఒక్కరోజే నాందేడ్‌తో పాటు పలు ప్రాంతాల్లో ముగ్గురు వ్యక్తులు వరద నీటి ప్రవాహంలో కొట్టుకుపోయారు. అంతకుముందు రోజు నాశిక్, యావత్మాల్, జాల్నా జిల్లాల్లో ఇళ్లు కూలడం, వరదల కారణంగా ఐదుగురు మరణించారు.

## పీఓకేలో భగ్గుమన్న హింస

- పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో తీవ్రమైన ఆందోళనలు
- పదుల సంఖ్యలో నిరసనకారులకు తీవ్ర గాయాలు
- ప్రభుత్వమే ప్రజలపై దాడులు చేస్తోందన్న ఆరోపణలు




సెప్టెంబర్30,(నిజం చెపుతాం)
పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)లో నిరసనలు హింసాత్మకంగా మారాయి. హక్కుల సాధన కోసం చేపట్టిన ఆందోళనలు ఉద్రిక్తతలకు దారితీయడంతో, పోలీసులు జరిపిన కాల్పుల్లో ముగ్గురు పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో పదుల సంఖ్యలో ప్రజలు గాయపడ్డారు.స్థానిక మీడియా కథనాల ప్రకారం, పోలీసుల చర్యల వల్ల ముస్తాక్ అహ్మద్, నదీమ్ అబ్బాసి సహా పలువురు తీవ్రంగా గాయపడ్డారు. జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ చేసిన డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోకపోవడమే ఈ హింసకు కారణమని నిరసనకారులు ఆరోపిస్తున్నారు.

### అమెరికా ప్రభుత్వంలో పెను

## సంక్షోభం

- అమెరికా ప్రభుత్వంలో ఉద్యోగుల సామూహిక నిష్క్రమణ
- నేటి నుంచి లక్ష మంది ఉద్యోగులు విధుల నుంచి దూరం



సెప్టెంబర్30,(నిజం చెపుతాం)
అమెరికా ప్రభుత్వ యంత్రాంగం చరిత్రలోనే కనీవినీ ఎరుగని సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. డొనాల్డ్ ట్రంప్ పాలన తీసుకున్న సంచలన నిర్ణయాల ఫలితంగా నేటి (సెప్టెంబర్ 30) నుంచి ఏకంగా లక్ష మంది ఫెడరల్ ఉద్యోగులు తమ విధులకు దూరమవుతున్నారు. అమెరికా చరిత్రలోనే అతిపెద్ద సామూహిక నిష్క్రమణగా నిపుణులు దీనిని అభివర్ణిస్తున్నారు




### రాబోయే పదేళ్లలో

## భారీ మార్పులు

- ముమ్మందు ఉద్యోగాల స్వరూపంలో పెను మార్పులు
- అమెరికా లేబర్ స్టాటిస్టిక్స్ నివేదికలో కీలక విషయాల వెల్లడి
- ఆటోమేషన్ దెబ్బకు క్యాషియర్, ఆఫీస్ క్లర్క్ ఉద్యోగాలకు ముప్పు

సెప్టెంబర్30,(నిజం చెపుతాం)
సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్న కొద్దీ ఉద్యోగాల స్వరూపం కూడా సమూలంగా మారిపోతోంది. కొన్ని రకాల పనులకు మనుషుల అవసరం తగ్గుతుండగా, మరికొన్ని కొత్త రంగాల్లో అవకాశాలు వెల్లువెత్తుతున్నాయి. రానున్న దశాబ్ద కాలంలో (2024-2034) ఉద్యోగ మార్కెట్లో ఎలాంటి మార్పులు రాబోతున్నాయి.



## పాకిస్థాన్‌లోని క్వెట్టాలో

# భారీ పేలుడు

- పారామిలిటరీ దళాలపై బాంబు దాడి
- 13 మంది మృతి, 32 మందికి పైగా గాయాలు
- దాడులకు పాల్పడిన వారిని గుర్తించేందుకు గాలింపు

సెప్టెంబర్30,(నిజం చెపుతాం)
పాకిస్థాన్‌లోని క్వెట్టా నగరంలో భారీ పేలుడు సంభవించింది. బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో పారామిలిటరీ దళాలపై జరిగిన ఈ బాంబు దాడిలో కనీసం 13 మంది మృతి చెందగా, 32 మందికి పైగా గాయపడ్డారు. క్వెట్టాలోని ఫ్రాంటియర్ కోర్ కేంద్ర కార్యాలయం సమీపంలో రద్దీగా ఉండే ప్రాంతంలో ఈ పేలుడు సంభవించింది. పేలుడు జరిగిన వెంటనే కాల్పుల మోత కూడా వినిపించింది.

### సినీ ప్రముఖులతో హైదరాబాద్ సైబర్ క్రైమ్

# పోలీసుల కీలక భేటీ

## భవిష్యత్తులో బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేయబోమని హీరోల నిర్ణయం

- పైరసీ ముఠాల వెనుక బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకుల హస్తం
- రిలీజ్‌కు ముందే సర్వర్ల నుంచి హెచ్‌డీ ప్రింట్ల చోరీ
- సైబర్ భద్రతను పెంచుతామని డిజిటల్ సంస్థల హామీ
- భేటీకి హాజరైన చిరంజీవి, నాగార్జున, వెంకటేశ్, నాని, దిల్ రాజు

హైదరాబాద్,సెప్టెంబర్ 30,(నిజం చెపుతాం)
తెలుగు సినిమా పరిశ్రమను దశాబ్దాలుగా పట్టిపీడిస్తున్న పైరసీ భూతం వెనుక ఉన్న అసలు సూత్రధారులు ఎవరో తెలిసి సినీ ప్రముఖులు నివ్వెరపోయారు. తాము ప్రచారం చేస్తున్న బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులే పైరసీ ముఠాలకు నిధులు సమకూరుస్తున్నారనే చేదు నిజం వారిని తీవ్రమైన షాక్‌కు గురి చేసింది. ఈ విషయం తెలియడంతో, భవిష్యత్తులో బెట్టింగ్ యాప్‌లకు సంబంధించిన ఎలాంటి ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనకూడదని



టాలీవుడ్ ఏకగ్రీవంగా నిర్ణయించుకుంది.ఇటీవల భారీ పైరసీ ముఠాలను అరెస్ట్ చేసిన హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు, ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను తెలియజేసేందుకు మంగళవారం నగరంలో సినీ పరిశ్రమ పెద్దలతో ఒక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు.



### సామాన్యుల కేసులంటే

## ఇంత నిర్లక్ష్యమా?

- పశ్చిమగోదావరి జిల్లాలో 2012లో వివాహిత అదృశ్యమైన ఘటన
- దర్యాప్తులో తీవ్ర జాప్యంపై అసంతృప్తి వ్యక్తం చేసిన న్యాయస్థానం
- సామాన్యుల కేసుల్లో పోలీసులది ఇదే తీరని కీలక వ్యాఖ్య

అమరావతి,సెప్టెంబర్30,(నిజం చెపుతాం)
పదమూడేళ్ల కిందట నమోదైన ఓ మహిళ అదృశ్యం కేసులో దర్యాప్తు పూర్తి చేయకపోవడంపై పోలీసుల తీరును హైకోర్టు తీవ్రంగా తప్పుబట్టింది. సామాన్య ప్రజలకు సంబంధించిన కేసుల దర్యాప్తులో పోలీసులు ఇలాగే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ కేసు దర్యాప్తును సీబీఐకి ఎందుకు అప్పగించకూడదో చెప్పాలని ప్రశ్నించింది.

# దసరా ఉత్సవాలకు మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్ రెడ్డి కి ఆహ్వానం

**- ఈ ఎల్ వి ఫౌండేషన్ భాస్కర్**



గట్టుపల్,సెప్టెంబర్30,(నిజం చెపుతాం):గట్టుప్పల మండల కేంద్రంలో దసరా పండుగ సందర్భంగా అక్టోబర్ 3 మూడు న మండల కేంద్రంలో జరిగే దసరా ఉత్సవాలకు మాజీ మంత్రి గుంతకండ్ల జగదీష్ రెడ్డిని ఆహ్వానించారు ఈ ఎల్ వి ఫౌండేషన్ భాస్కర్.ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ దసరా ఉత్సవాల ను తెలంగాణ రాష్ట్రంలో అత్యంత వైభవంగా నిర్వహించబోతున్నామని,ప్రజలంతా అధిక సంఖ్యలో పాల్గొని ఈ ఉత్సవాలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఈ ఎల్ వి ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్,ఫౌండేషన్ సభ్యులు,తదితరులు,పాల్గొన్నారు.

# ఆలేరు లో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు



ఆలేరు సెప్టెంబర్ 30 (నిజం చెపుతాం) ఆలేరు మండల కేంద్రం తో పాటు పరిసర గ్రామాలన్నీ సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలతో సందడిగా మారాయి.తెల్లవారుజాము నుంచే మహిళలు పూలతో బతుకమ్మలను పేర్చి,శోభాయమానంగా అలంకరించారు.బతుకమ్మ చుట్టూ తీరక్క పూలు,గుమ్మడి,చామంతి,గన్నేరు,మర్రి పువ్వులతో అలంకరించడంతో పండుగ వాతావరణం మరింత అందంగా మారింది.మహిళలు వాడవాడల బతుకమ్మలు పేర్చి, సంప్రదాయ గీతాలు పాడుతూ,చీరలు కట్టుకుని రంగురంగుల బట్టలతో ఆడిపాడుతూ ఉత్సాహంగా బతుకమ్మ చుట్టూ నర్తించారు."బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలా" అంటూ సమూహాలుగా కలసి ఆడుకోవడంతో వాతావరణం పూల పరిమళాలతో,పాటల సవ్వడులతో మారుమ్రోగింది.స్థానిక ప్రజాప్రతినిధులు,మున్సిపల్ అధికారులు,గ్రామ పెద్దలు కూడా ఈ సంబరాల్లో పాల్గొని మహిళలను ప్రోత్సహించారు.సద్దుల బతుకమ్మ సందర్భంగా అనేక సంఘాలు,యువజన సంఘాలు పూల పంపిణీ చేసి,వాయనాలు అందించారు.మహిళల సమూహ నృత్యాలు,పాటలు చూసి చిన్నారులు,యువత కూడా ఆనందంగా పాల్గొన్నారు.

# ఆలేరులో కాంగ్రెస్‌కు భారీ షాక్ -బీఆర్ఎస్ పార్టీలోకి 200 నేతలతో చేరిక



ఆలేరు సెప్టెంబర్ 30 (నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్రంలో "మళ్లీ సారే కావాలి" నినాదం వేడెక్కుతోంది.రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీ పాలనపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ,తిరిగి బీఆర్ఎస్ పార్టీనే అధికారం లోకి తీసుకురావాలని పెద్ద ఎత్తున వలసలు మొదలుపెట్టారు.యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని శారాజీపేట గ్రామంలో మంగళవారం జరిగిన భారీ కార్యక్రమం ఇందుకు నిదర్శనంగా నిలిచింది.గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానం కలిగిన 200 మంది ఒకే వేదికపై బీఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పుకుని అధికార పార్టీకి వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత,డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ప్రత్యేకంగా హాజరై కొత్తగా చేరిన వారికి ఆహ్వానం పలికారు.కాంగ్రెస్ పాలనపై విసుగుతో బీఆర్ఎస్ వైపు వలసలు మొదలయ్యాయి.ఈ సందర్భంగా గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు రేవంత్ రెడ్డి పాలనపై విసుగుతో ఉన్నారు.వాగ్దానాలు చేసి అమలు చేయడంలో విఫలమయ్యారు.కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి ఆగిపోయింది.ప్రజలకు సంక్షేమ పథకాలలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి.ఈ పరిస్థితుల్లో ప్రజలు పెద్దఎత్తున బీఆర్ఎస్ వైపు ఆకర్షితులవుతున్నారు.మళ్లీ తెలంగాణకు గౌరవం తీసుకురాగలిగేది కేవలం బీఆర్ఎస్ పార్టీ మాత్రమే అని పేర్కొన్నారు.అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని,బీఆర్ఎస్ అభ్యర్థులు ఘనవిజయం సాధిస్తారని నమ్మకం వ్యక్తం చేశారు.కీలక నాయకులతో బరిలో బీఆర్ఎస్ బలపాటు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రవి,మాజీ సర్పంచ్ రజిని,నాయకులు రేణుక,నిరోషా,స్వామి,గణేష్,అంజయ్య తదితరులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు.వీరితో పాటు గ్రామంలోని 200 మంది కార్యకర్తలు కూడా కండువాలు కప్పుకుని పార్టీకి బలం చేకూర్చారు.ఈ సందర్భంగా జరిగిన భారీ సమావేశానికి మండల పార్టీ అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్,మండల సెక్రటరీ జనరల్ రచ్చ రామనర్సయ్య,మాజీ ఏఎంసీ చైర్మన్ రవీందర్ గౌడ్,మాజీ ఎంపీటీసీ రచ్చ కావ్యశ్రీ,మాజీ ఉపసర్పంచ్ కాంతి మహేందర్,సోషల్ మీడియా మండల కన్వీనర్ శ్రీనివాస్,గ్రామ శాఖ అధ్యక్షుడు మహేందర్,సిద్దేశ్వర్,రవి,బాలయ్య,కుమార్ తదితరులు పాల్గొని సభను ఉత్సాహభరితంగా మార్చారు.ఈ సందర్భంగా నాయకులు సమిష్టిగా మాట్లాడుతూ ప్రజల అభిలాష మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం రావాలన్నదే.తెలంగాణ రాష్ట్రంలో గౌరవం నిలిపేది,ప్రజలకు అభివృద్ధి–సంక్షేమాలు అందించేది కేవలం బీఆర్ఎస్ మాత్రమే.కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం వెనక్కి వెళ్లిపోతోంది.

# అనారోగ్యంతో బాధపడుతున్న గండు కొమురయ్యకి ఆర్థిక చేయూత

**- నిరుపేదలకు అండగా కొప్పుల హరిదీప్ రెడ్డి**



ఆత్మకూర్ (ఎం) సెప్టెంబర్ 30(నిజం చెప్పుతాం) పల్లెర్ల గ్రామ మదిరే సిద్దాపురం గ్రామానికి చెందిన గండు కొమురయ్యకి కాలుకి గాయాలు అయ్యి అనారోగ్యంతో బాధపడుతూ ఉన్నాడు ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో వారికీ మాజీ సర్పంచ్ నాయిని నర్సింహా రెడ్డి చేతుల మీదుగా 10,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సామ నరేందర్ రెడ్డి, సోలిపురం వెంకట్ రెడ్డి, లోడి రాజేందర్,నిమ్మారెడ్డి నరేందర్ రెడ్డి, బండి మల్లయ్య,మంగ శ్రీనివాస్, నిమ్మారెడ్డి అశోక్ రెడ్డి,పెసరకాయల నర్సిరెడ్డి,బత్తిని శివ, యాట మల్లిఖార్జున,దండు మల్లేష్,దండు నవీన్, దండు శశి, బొంగు మధు, తదితరులు పాల్గొన్నారు

# దుర్గామాత దగ్గర హెూమం కాల్చిన భక్తులు

**- భక్తులకు దుర్గామాత అవతారంలో దర్శనం ఇచ్చిన అమ్మవారు**





ఆత్మకూర్(ఎం) సెప్టెంబర్ 30(నిజం చెప్పుతాం) పల్లెర్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత దగ్గర దుర్గాష్టమి సందర్బంగా ప్రత్యేక పూజలు చేసి దుర్గామాత హెూమం నిర్వహించారు. ఈ సందర్బంగా మాజీ జడ్పీటీసీ సభ్యులు కొడిత్యాల నరేందర్ గుప్తా మాట్లాడుతూ దుర్గామాత హెూమం అనేది దుర్గాదేవిని పవిత్రమైన అగ్నిలో ఆవాహన చేసి చేసే ఒక హిందూ ఆచారం. ఇది దైవిక బలం, రక్షణ, ధైర్యం మరియు సానుకూల శక్తిని పొందడానికి,అలాగే చెడు శక్తులను ప్రతికూల ఆలోచనలను, మరియు జీవిత సమస్యలను ఎదుర్కోవడానికి సహాయపడుతుంది. ఈ హెూమం శారీరక, మానసిక బలాన్ని పెంచి, ధర్మ మార్గాన్ని చూపెడుతుంది అని అన్నారు ధర్మాన్ని రక్షించేది,చెడును సంహరించేది సద్గుణాలను అలంకరించేది, భక్తులకు ధైర్యం ప్రసాదించేది దుర్గామాతే అన్న సందేశాన్ని ఈ నవరాత్రి ఉత్సవాలు ప్రతిధ్వనిస్తున్నాయి.ప్రతిరోజూ కొత్త అలంకారంలో దర్శనమిస్తూ దుర్గామాత భక్తుల హృదయాలలో ఆధ్యాత్మిక జ్యోతి వెలిగిస్తుండటం ఈ శరన్నవరాత్రి ఉత్సవాలకు ప్రత్యేక మహిమను తీసుకొచ్చింది అని అన్నారు ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ సభ్యులు సోలిపురం మల్లారెడ్డి,సింగల్ విండో డైరెక్టర్ తండ నర్సింహా,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సామ నల్లారెడ్డి,రమేష్,ఉప్పలయ్య,రవికుమార్, మంజుల,లత, సంధ్య శ్రీలత, మల్లిశ్వరి, భవానిమాత స్వాములు మతాలు భక్తులు, తదితరులు పాల్గొన్నారు

# అపరాజితా దేవి చరిత్రను ఆమెను పూజించిన వారికి విజయాలు కలగజేయును..



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) సెప్టెంబర్ 30:–అపరాజితాదేవి చరిత్రను, ఆమెను పూజించిన వారి విజయాలను పదో తరగతి చదువుతున్న పూజ్యం సాయి నాగ సూర్య విశ్వ చైతన్య శర్మ కనులకు కట్టినట్టు వివరించారు. మంగళవారం కాకినాడ వెంకట్ నగర్ పోర్ట్ రైల్వే స్టేషన్ వద్దనున్న శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో చైతన్య శర్మ మీడియాతో మాట్లాడుతూ పరాజితం లేని అపరాజితాదేవి చరిత్రను వివరించారు. సమస్త సృష్టికి మూలాధారమైన అమ్మవారికి కూడా దశావతారాలు ఉన్నాయని తెలిపారు. అందులో అపరాజితదేవి ఒక రూపం అన్నారు. మహాభారత, రామాయణంలో ఆమెను పూజించిన శ్రీరాముడు, అర్జునుడు ప్రత్యర్థులపై విజయాలు సాధించారని గుర్తు చేశారు. అదేవిధంగా కలియుగంలో చత్రపతి శివాజీ, బాలగంగాధర్ తిలక్, మహాకవి కాళిదాసు, బకింగ్ చంద్ర చటర్జీ వంటి వారు అపరాజిత అమ్మవారిని పూజించి విజయాల సాధించారని పుస్తకాల్లో చదువుకున్నామని చైతన్య శర్మ తెలిపారు. ప్రస్తుత కాలంలో అపరాజితదేవి అమ్మవారిని వారాహి రూపంలో పూజించిన పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఉప ముఖ్యమంత్రిగా ఉన్నారన్నారు. అన్నపూర్ణ సమేత కాశి విశ్వేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు పుల్లేటికుర్తి సుబ్రహ్మణ్య శివాచార్య మాట్లాడుతూ విజయదశమి సందర్భంగా వచ్చే నెల రెండో తేదీన ఆవరణలో ఉన్న జమ్మి చెట్టుకు అపరాజితా దేవి అలంకరణ చేసి శమీ పూజ చేయడం జరుగుతుందని తెలిపారు ఈ పూజా కార్యక్రమానికి నగరంలో ఉన్న అమ్మవారి భక్తులు అందరూ విచ్చేసి విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ప్రశాంతంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ట కార్యాచరణ





**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

రామగుండం సెప్టెంబర్ 30,( నిజం న్యూస్)స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్.పెద్దపల్లి జిల్లాలో ప్రశాంతంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం డిసిపి కరుణాకర్ తో కలిసి, సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ... రాష్ట్రంలో..ఎంపిటిసి, జెడ్పిటిసి,గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు.రెండు విడతలలో స్థానిక సంస్థలను,3 విడతల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని అన్నారు. జిల్లాలో మొదటి విడతలో 7 మండలాలు,రెండవ విడూదల ఆరు మండలాల్లో స్థానిక సంస్థల ఎన్నికల జరుగుతాయని అన్నారు.పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. సెన్సిటివ్,హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి అక్కడ అదనపు భద్రత బలగలు ఉండేలా చూడాలని అన్నారు ఎన్నికల షెడ్యూల్ విడుదల జరిగిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి వెంటనే ఎన్నికలు జరిగే గ్రామీణ ప్రాంతాలలో అమలులోకి రావడం జరుగుతుందని అన్నారు.ఎం.సి.సి నిబంధనల ప్రకారం తీసుకోవాల్సిన చర్యలను చేపట్టి మండల అధికారులు రిపోర్ట్ అందించాలని అన్నారు.రెవెన్యూ శాఖ అధికారులతో సమయంతో ఎన్నికల జరిగింది అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో.. ఏసీపి రమేష్,కృష్ణ రెవెన్యూడివిజన్ అధికారులు బి.గంగయ్య,సురేష్ , జెడ్పీ సిఈఓ నరేందర్, డిపిఓ వీర బుచ్చయ్య జిల్లా నోడల్ అధికారులు,ఎన్నికల విభాగం,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను కలిసిన నూతన గ్రూప్ 1 ఉద్యోగి



రామగుండం సెప్టెంబర్ 30, (నిజం న్యూస్) సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను ఇటీవలె నియమితులైన గ్రూప్ 1 ఉద్యోగి ముత్యాల రాజశేఖర్ మర్యాదపూర్వకంగా కలిశారు.సెప్టెంబర్ 25న విడుదలైన గ్రూప్ 1ఫలితాలలో సిద్దిపేట జిల్లా కొండపాక మండలం శిరసానగండ్ల గ్రామానికి చెందిన,ఎం. రాజశేఖర్ 447.5 మార్కులు,683 వ ర్యాంక్ రావడంతో పెద్దపల్లి జిల్లా ఉపాధి కల్పనాధికారిగా ఎంపిక అయ్యారు. సెప్టెంబర్ 27 న, ముఖ్యమంత్రి చేతుల మీదుగా అపాయింట్మెంట్ ఆర్డర్స్ తీసుకున్న తర్వాత మంగళవారం కలెక్టరేట్ లోని, ఛాంబర్ లో కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసి,జిల్లా ఉపాధి కల్పనాధికారి గా బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పనాధికారి తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

# మాడల్ కోడ్ ఎన్నికలు పూర్తి అయ్యే వరకు ఉంటుంది..-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



రామగుండం సెప్టెంబర్ 30,( నిజం న్యూస్)మాడల్ కోడ్ పంచాయితీ ఎన్నికలు పూర్తి అయ్యే వరకు ఉంటుందని,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం రోజున జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీ నాయకులతో కలెక్టరేట్లో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ... పంచాయతీ ఎన్నికలు పూర్తయ్యే వరకు మాడల్ కోడ్ అమలులో ఉంటుందని,ఫేజ్–2 , ఫేజ్–3 లో మాత్రమే ఎన్నికలు జరుగుతాయని,ఫేజ్ –1లో ఎన్నికలు జరగవని,అభ్యర్థులు ఏమైనా ప్రకటనలు ఇవ్వాలనుకుంటే సంబంధిత ఆర్డీవోల దగ్గర అనుమతి పొందాలని,ఏమైనా సమస్యలు ఉంటే మండల స్థాయిలో ఎం.పీ.డీ.వో.లను, జిల్లాస్థాయిలో జడ్పీ.సీ.ఈ.ఓ, డి.పి.ఓ.లను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో.. జె.డ్పి సీ.ఈ.ఓ. నరేందర్,డి.పి.ఓ.వీర బుచ్చయ్య,అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు,పాల్గొన్నారు.

# అంబేద్కర్, పూలేల స్ఫూర్తితో ముందుకు సాగాలి

**- తెలుగు రాష్ట్రాల్లో గ్రంథాలయాలు, విద్యాభివృద్ధికి కృషి చేయాలి**
**లీడ్ గ్రంథాలయం వ్యవస్థాపకులు, ప్రముఖ గ్రంథాలయ ఉద్యమకర్త, కవి కాసుల రవికుమార్ శోభారాణి.**




నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి సెప్టెంబర్ 30(నిజం న్యూస్)గ్రంథాలయ ఉద్యమంలో భాగంగా దేశవ్యాప్తంగా మహనీయులు నడయాడిన ప్రాంతాలను సందర్శిస్తూ అక్షరాల వ్యాప్తికై, గ్రంథాలయాల అభివృద్ధికై నినదిస్తూ ముందుకు సాగుతున్నట్లు లీడ్ గ్రంథాలయం వ్యవస్థాపకులు, ప్రముఖ గ్రంథాలయ ఉద్యమకర్త, కవి కాసుల రవికుమార్ శోభారాణి దంపతులు తెలిపారు. ఇందులో భాగంగానే ముంబాయిలోని బాబాసాహెబ్ అంబేద్కర్ స్మారక స్తూపం చైత్య భూమి, బాబాసాహెబ్ నివాస స్థలం రాజగృహ మరియు పూణేలోని మహాత్మా జ్యోతిబాఫూలే, సావిత్రిబాయి పూలేల స్మారక స్థలాలను సందర్శించి వారికి నివాళి అర్పించారు. మహనీయుల ఆశయ సాధనకు కృషి చేస్తామని పేద విద్యార్థుల చదువులకు, గ్రంథాలయ ఉద్యమ వ్యాప్తికి తమ శాయశక్తులా ప్రయత్నిస్తామని కాసుల రవికుమార్ తెలిపారు.

# దుర్గా మాత దీవెనలు, ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**- భూపాలపల్లి ఎమ్మెల్యే జీఎస్సార్..**

జయశంకర్ భూపాలపల్లి(నిజం చెపుతాం) సెప్టెంబర్30:దుర్గా మాత చల్లని దీవెనలు, ఆశీస్సులు ప్రజలందరిపై కలిగి, దినదినాభివృద్ధి చెందాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం భూపాలపల్లి పట్టణంలోని కారల్ మార్క్స్ కాలనీ(25వ వార్డు) లో దుర్గా మాత పూజలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి, మహా అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దుర్గా మాత చల్లని దీవెనలు, ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలన్నారు. అమ్మవారి కృపతో ప్రజలంతా దినదినాభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దుర్గా దేవీని వేడుకున్నారు. అనంతరం



ఎమ్మెల్యే కు పలువురు శాలువాలు కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) సెప్టెంబర్ 30: భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు బాకీ పడ్డ కాంగ్రెస్ బాకీ కార్డును మాజీ ఎమ్మెల్యే గండ్ర విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని, కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లాలి అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం 22 నెలల్లో అన్ని వర్గాల ప్రజలకు ఎంత బాకీ పడ్డదో కాంగ్రెస్ బాకీ కార్డు ద్వారా ప్రజలకు తెలియచేసి



ఓటు కోసం మీ ఇంటికి వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీసి అడిగేలా వారిని చైతన్యవంతులను చేయాలని కోరారు.

# ఘనంగా దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

గోవిందరావుపేట ప్రతినిధి సెప్టెంబర్ 30 (నిజం చెపుతాం) గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా బుధవారం రోజున అమ్మవారు మహిషాసుర మర్దిని అవతారంలో దర్శనం ఇవ్వనున్నారు మరియు ఇదే రోజు శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో మహా అన్నదాన కార్యక్రమం మధ్యాహ్నం 12 గంటల నుండి నిర్వహించబడును చల్వాయి గ్రామ మరియు పరిసర ప్రాంతాల ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ వారు కోరుచున్నారు



# ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలి

**-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) సెప్టెంబర్ 30: భూపాలపల్లి ఐడిఓసీ కార్యాలయపు కాన్ఫరెన్స్ హాలులో స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన సందర్భంగా రాజకీయ పార్టీలు ఎన్నికలలో పాటించాల్సిన నియమ, నిబంధనల గురించి మంగళవారం జిల్లా కలెక్టర్ రాజకీయ పార్టీల నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సోమవారం నుంచి ఎన్నికల కోడ్ అమలులో వచ్చినట్లు తెలిపారు. అనుమతులు లేకుండా ఎలాంటి రాజకీయ పార్టీల సమావేశాలు, సభలు నిర్వహించరాదని సూచించారు. జిల్లాలో రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు, వాల్ రైటింగ్ లను తొలగించాలని స్పష్టం చేశారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తూ విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యవహరించే వారిపై ఎన్నికల సంగం నిబంధనలు మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఓటర్లను ప్రలోభపెట్టే విధంగా ఎవరైనా వ్యవహరిస్తే నేరుగా కానీ సి-విజిల్ యాప్ ద్వారా లైవ్ వీడియోలతో ఫిర్యాదు చేయవచ్చని,1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా కూడా 24 గంటలలో పిర్యాదు చేయవచ్చని తెలిపారు.జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. కోడ్ అమలులో ఉన్నందున రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6



గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించడానికి అనుమతి లేదని వివరించారు. రాజకీయ పార్టీలు ఆలయాలు, మసీదులు, చర్చిలు, ప్రార్థన స్థలాలు, పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో సమావేశాలు, ప్రచార కార్యక్రమాలునిర్వహించొద్దని సూచించారు. భూపాలపల్లి మున్సిపాల్టీలో ఎన్నికల కోడ్ వర్తించదని కానీ ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా ఫ్లెక్సీలు, పోస్టర్లు, టీవీ యాడ్స్ చేయరాదని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మీ, డీపీఓ శ్రీలత వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# యాస్పిరేషన్ పారా మీటర్లు పకడ్బందీగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి నిజం చెపుతాం సెప్టెంబర్ 30: భూపాలపల్లి ఐడిఓసి కార్యాలయంలో పలిమెల, మహాముత్తారం మండలాల యాస్పిరేషన్ పారా మీటర్లు నమోదుపై మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యాస్పిరేషన్ ఇండికేటర్స్ నమోదు ఖచ్చితంగా, పారదర్శకంగా ఉండాలని, ప్రతి శాఖకు నిర్దేశించిన లక్ష్యాలను నిర్దిష్టమైన సమయానికి పూర్తిచేయాలని సూచించారు. విద్య, వైద్య ఆరోగ్యం, ఉద్యాన, వ్యవసాయం, మహిళా శిశు సంక్షేమం వంటి విభాగాల అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేసి, గ్రామ స్థాయిలో డేటా నమోదు లో ఎలాంటి లోపాలు, వ్యత్యాసం రాకుండా ఖచ్చితత్వం వుండేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. జనాభా, వసతులు, అభివృద్ధి సూచికలు, శిశు, మాతృ ఆరోగ్యం, విద్యా ప్రమాణాలు, పంటల ఉత్పాదకత వంటి అంశాలను సమగ్రంగా నమోదు చేసి, సమయానికి నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, సీపీఓ బాబూరావు, డిఆర్డీఓ బాలకృష్ణ, పశు సంవర్ధక శాఖ డిడి డా కుమార స్వామి, మహిళా, శిశు సంక్షేమ అధికారి మల్లీశ్వరీ, డీఈఓ రాజేందర్, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, ఉద్యానవనశాఖ అధికారి సునీల్ కుమార్, వ్యవసాయ అధికారి బాబూరావు, పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, యాస్పిరేషన్ ఫెలో పృద్వి తదితరులు పాల్గొన్నారు.



# గ్రామానికి ఉచిత మంచినీరు సరఫరా చేయాలి

జయశంకర్ భూపాలపల్లి(నిజం చెపుతాం) సెప్టెంబర్ 30: గత కొన్ని సంవత్సరాలుగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం రాయపల్లి గ్రామంలో మంచినీటిపై బిల్లులు అక్రమంగా వసూలు చేస్తున్న విషయంలో గ్రామస్తులు ఈ విషయంపై గ్రామ కార్యదర్శికి రాతపూర్వకంగా వినతి పత్రం అందజేసి ఫిర్యాదు చేశారు. ప్రభుత్వాలు ప్రతి ఇంటికి మంచినీరు అందించి మహిళలకు ఇబ్బంది కలగకూడదని సదుద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ పథకానికి కొన్ని గ్రామాలు తూట్లు పొడుస్తూ పక్కదారి పట్టిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు అధికారులు స్పందించి గ్రామానికి ఉచిత మంచినీటి పథకం కింద ప్రతి గ్రామంలో ఉచిత మంచినీరు అందించాలని గ్రామ అధికారులు వసూలు చేస్తూ ప్రభుత్వాలకు చెడ్డ పేరు తీసుకొస్తున్నారు. ఈ విషయంపై గ్రామ అధికారులతో మాట్లాడరా వివిధ కారణాలు చెప్తున్నారు. ఈ విషయంపై అధికారులు స్పందించి గ్రామ సమస్యలు పరిష్కరించి గ్రామ ప్రజలకు ఉచిత మంచినీరు అందించాలని ఇంతకుముందు వసూలు చేసిన డబ్బులు తిరిగి అందజేయాలని కోరుతున్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని గ్రామవాసులు కోరుతున్నారు.

# ఎంపీటీసీ,జడ్పీటీసీ స్థానాలలో పోటీకి సన్నద్ధం కావాలి

**- సిపిఐ మహబూబాద్ మండల కౌన్సిల్ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయసారథి**

మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్, సెప్టెంబర్, 30 (నిజ%శీ% న్యూస్) నేడు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మహబూబాద్ మండలం అత్యవసర కౌన్సిల్ సమావేశం లింగ్య నాయక్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయ సారథి మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ స్థానిక ఎంపీటీసీ జెడ్పిటిసి గ్రామపంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసినందున మహబూబాబాద్ మండలంలో ఎనిమిది గ్రామపంచాయతీ మూడు ఎంపీటీసీ మరియు మహబూబాబాద్ మండల జడ్పిటిసి స్థానాల్లో పోటీ చేయడానికి సన్నద్ధం కావాలని తెలిపారు,, కాంగ్రెస్తో ఇటీవల జరిగిన అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలలో సయోధ్య కుదుర్చుకొని వారి విజయానికి కృషి చేయడం జరిగిందని ఈ నేపథ్యంలో స్థానిక ఎన్నికల్లో సైతం కాంగ్రెస్తో సయోధ్య కుదుర్చుకొని కలిసి పోటీ చేసేందుకు మా వంతుగా సిపిఐ పక్షాన కృషి చేస్తామని తెలిపారు. ప్రజల పక్షాన పోరాటాలు చేస్తూ వారి కష్టసుఖాల్లో అండగా ఎప్పటికీ నిలబడే సిపిఐ అభ్యర్థులను ఆదరించాలని అవకాశం కల్పించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు,, మహబూబాబాద్ మండలంలో ఎనిమిది గ్రామపంచాయతీ 3 ఎంపీటీసీ ఒక జడ్పిటిసి స్థానంలో పోటీ చేసేందుకు మండల సమావేశంలో తీర్మానం చేసినట్టు రానున్న



ఎన్నికల్లో కార్యకర్తలందరూ సిపిఐ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని తెలిపారుఈ సమావేశం లో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి. అజయ్ సారథి రెడ్డి,,కాట్లోజు పాండురంగా ఛారీ తండా సందీప్, బానోత్ లింగ్య నాయక్, కొమ్ము నారాయణ, పెరుగు కుమార్,చింత కుంట్ల వెంకన్న తండా సతీష్, పొలగాని శ్రీను, కౌసల్య, శేఖర్, వినయ్,గురుస్వామి పాల్గొన్నారు రేపు తేదీ అనగా అక్టోబర్ 1 న సిపిఐ మహబూబాద్ జిల్లా ఎన్నికల అత్యవసర సమావేశం 11 గంటలకు స్థానిక వీరభవన్ సిపిఐ జిల్లా కార్యాలయంలో నిర్వహిస్తున్నామని ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జిల్లా కార్యవర్గ సభ్యులు మండల కార్యదర్శులు జిల్లా కౌన్సిల్ సభ్యులు ప్రజాసంఘాల బాధ్యులు సిపిఐ సీనియర్ నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని ఒక ప్రకటనలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి తెలిపారు.

# శ్రీ దుర్గామాత సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన వాకిటి దంపతులు

వలిగొండ సెప్టెంబర్ 30 (నిజం చెపుతాం) మండల పరిధిలోని అరూర్ గ్రామంలో బీసీ కాలనీలో శ్రీ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మాజీ జెడ్పిటిసి వాకిటి పద్మా అనంత రెడ్డి దంపతులు శ్రీ దుర్గా మాత పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులు అందరికీ ఉండాలని అన్నారు. దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులకు 11011/- రూపాయలు పూజా సామాగ్రికి కొరకు అందజేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ, నాయకులు బండారు చిన్న నరసింహారెడ్డి, ఎలిమినేటి పెంటయ్య, లోతుకుంట రాములు, లక్ష్మణ్, బైకాని మల్లేశం, చిలకమర్రి బ్రహ్మచారి, యాదయ్య,



మల్లేశం,ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీ ర్యాంకర్లను సత్కరించిన ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి

తూర్పుగోదావరి జిల్లా (బిక్కవోలు)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో..సెప్టెంబర్ 30..నిజం చెపుతాం న్యూస్... అనపర్తి మండలం రామవరంలో బిక్కవోలు మండలం మెళ్ళూరుకి చెందిన డీఎస్సీ ర్యాంకర్లను అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మంగళవారం ఆత్మీయంగా సత్కరించారు. బిక్కవోలు మండలం మెళ్ళూరు గ్రామానికి చెందిన చల్లా శివ అమ్మిరాజు ఓపెన్ క్యాటగిరి ఫిజికల్ సైన్స్ విభాగంలో జిల్లా మూడవ ర్యాంకు సాధించారు. అదేవిధంగా గ్రామానికి చెందిన ఆచంట వీర వెంకట సత్యనారాయణ బయాలజికల్ సైన్స్ విభాగంలో ఈ డబ్ల్యూ ఎస్ కేటగిరీలో జిల్లా ఐదవ ర్యాంకు సాధించారు. ఇరువురు డీఎస్సీ ర్యాంకర్లను తన క్యాంప్ ఆఫీస్ నందు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.... మెగా డీఎస్సీ ద్వారా నిరుద్యోగ యువత కలలు సాకారం



అయ్యాయని, యువతకు ఉపాధి అవకాశాలు మెరుగ్గా కలుగు చేయడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు చల్లా పడగారావు, గంగుమళ్ళ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఓట్ల కౌంటింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి





**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 30 (నిజం చెపుతాం)మంగళవారం జిల్లా కలెక్టర్ స్థానిక సంస్థల ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ నిర్వహణ కోసం కౌంటింగ్ హాల్స్ ఏర్పాటు, బ్యాలెట్ బాక్స్ లను భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్ల కోసమై జిల్లా కేంద్రంలోని పలు ప్రభుత్వ భవనాలను తనిఖీ చేశారు.జిల్లా కేంద్రంలోని నూతన సమీకృత మార్కెట్ సముదాయాన్ని, జెడ్పి బాలికల ఉన్నత పాఠశాల,జెడ్పి బాలుర ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాయ్స్ జూనియర్ కాలేజ్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, సహా రాజపేట సమీపంలోని ఐటిఐ,వై టీ సీ భవనాలను సందర్శించి పరిశీలించారు. ఆయా ప్రభుత్వ భవనాల్లో స్ట్రాంగ్ రూమ్ ల ఏర్పాటు, కౌంటింగ్ హాల్ ఏర్పాటు కోసం కావాల్సిన సదుపాయాల గురించి ఆరా తీశారు. కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో, ఓట్ల కౌంటింగ్ కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మండలాల వారీగా స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాల్స్ కోసం అనువైన భవనాలను ఎంపిక చేసుకున్న అనంతరం వాటిలో సీసీ కెమెరా ద్వారా స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాల్ పర్యవేక్షణ చేసేందుకు ఏర్పాట్లు చేయించాలన్నారు. అదేవిధంగా వాటిల్లో కౌంటింగ్ కు కావలసిన అన్ని రకాల సదుపాయాలతో పాటు, బారిక్యాడ్స్, పోలీసు భద్రత కోసం ఏర్పాటు చేయించాలన్నారు.అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, వనపర్తి మండల తహసిల్దార్ రమేష్ రెడ్డి, జిల్లా పరిషత్ సూపరింటెండెంట్ భాను ప్రసాద్, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

# నోడల్ అధికారులు సమర్థవంతంగా తమ బాధ్యతలు నిర్వహించాలి

**- జిల్లా ఎన్నికల అథారిటీ, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 30 (నిజం చెపుతాం)మంగళవారం ఉదయం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా పారదర్శకంగా నిర్వహించేందుకు వనపర్తి జిల్లాలో ఎన్నికల నియమావళి ప్రకారం నోడల్ అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. సంబంధిత నోడల్ అధికారులు తమ బాధ్యతలను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వర్తించాలని ఆదేశించారు. మ్యాన్ పవర్



మేనేజ్మెంట్, బ్యాలెట్ బాక్స్, ట్రాన్స్పోర్ట్, మీడియా మేనేజ్మెంట్, ఎక్స్పెండిచర్ తదితర విభాగాలకు నోడల్ అధికారులను నియమించడం జరిగింది. ప్రతి విభాగానికి సంబంధించిన నోడల్ అధికారి తన బాధ్యతలను ఎన్నికల నియమావళి నిబంధనలు చదువుకొని తూచ తప్పకుండా పాటించాలని ఆదేశించారు. ఒక్కో నోడల్ అధికారి వారిగా బాధ్యతలపై అవగాహన కల్పించి బాధ్యతలు అప్పగించారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్యా నాయక్, ఆర్డీఓ సుబ్రమణ్యం, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# సర్పంచ్ రిజర్వేషన్ అవకతవకలపై జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు

**- ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 30 (నిజం చెపుతాం)ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు వీరపాగ రామకృష్ణ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు కేటాయింపులో భాగంగా గత వారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీవో సమక్షంలో నిర్వహించినటువంటి డిఫ్ సిస్టం లో భాగంగా పాన్ గల్ మండలంలోని మహమ్మదాపూర్ గ్రామానికి ఎస్సీ జనరల్గా మరియు కేతపల్లి గ్రామానికి ఎస్సీ మహిళగా ఆరోజు రిజర్వేషన్స్ కల్పించడం జరిగింది. కానీ నేడు అధికార పార్టీ నాయకుల ఒత్తిడితో ఆ యొక్క గ్రామాల రిజర్వేషన్స్ ను తారుమారు చేస్తూ కేతపల్లి గ్రామానికి ఎస్సీ జనరల్గా మరియు మహమ్మదాపూర్ గ్రామానికి ఎస్సీ మహిళా గా రిజర్వేషన్స్ మారుస్తూ కొత్త గా రిజర్వేషన్లు ప్రకటించడం జరిగింది. ఈ యొక్క అంశాన్ని ధర్మసమాజ్ పార్టీ జిల్లా కమిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తూ తక్షణమే ఆరోజు కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీవో సమక్షంలో డిఫ్ సిస్టం ద్వారా ఖరారైన రిజర్వేషన్ నీ యధావిధిగా మార్పులు చేసి మహమ్మదాపూర్ గ్రామానికి ఎస్సీ జనరల్ గా, కేతపల్లి గ్రామానికి ఎస్సీ మహిళగా ఈ యొక్క గ్రామాలకు కేటాయించి ఎన్నికలు నిర్వహించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందించడం జరిగింది. దీనిపై అధికారులు స్పందించి యధావిధిగా అప్పటి రిజర్వేషన్స్ తో ఎన్నికలు నిర్వహించాలని అధికారులను కోరడం జరిగింది.లేనియెడల ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో తీవ్రమైన నిరసన కార్యక్రమాలు ధర్నాలు నిర్వహించి ఆ యొక్క గ్రామాల ఎన్నికను అడ్డుకునే విధంగా మా యొక్క చర్యలు ఉంటాయని హెచ్చరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ కంటెస్టెడ్ అభ్యర్థి బంకల ఎల్లయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, కార్యదర్శి కురుమన్న, మహేష్, అమీర్, బాలు, గోపాలకృష్ణ వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.వా

# జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయుదాల,వాహనాల పూజ

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 30 (నిజం చెపుతాం)నిరంతరం ప్రజా సేవలో జీవించే జిల్లా పోలీసులకు శాంతి భద్రతల పరిరక్షించడంలో, నేరాలను నియంత్రించడంలో జిల్లా పోలీసులు సఫలీకృతం అవ్వాలని నవరాత్రుల సందర్భంగా దుర్గాదేవి అనుగ్రహంతో విజయం వరించాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు.మంగళవారం రోజు దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దుర్గాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని విజయదశమి పర్వదినం సందర్భంగా నవరాత్రి వేడుకల్లో దుర్గాష్టమి సాయుధ దళ పోలీసుకార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్. వారి సతీమణి అపర్ణ మరియు పోలీసు అధికారులతో కలిసి పోలీసులు విధులలో వినియోగించే ఆయుదాలకు, మరియు వాహనాలకు,ప్రత్యేక పూజలు నిర్వహించారు. విధి నిర్వహణలో పోలీసులు ఉపయోగించే ఆయుధాలకు, వాహనాలకు, ఎలాంటి ఆటంకం,అవరోదం లేకుండా ఉండాలని బ్రాహ్మణుల మంత్రోచ్ఛారణాల మధ్య పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... శాంతి భద్రతల పరిరక్షణలో, నేరాలను నియంత్రించడంలో జిల్లా పోలీసు శాఖ సఫలీకృతం అవ్వాలని, దుర్గా మాత కరుణ కటాక్షాలు జిల్లా పోలీసులకు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షిస్తూ పోలీసు ఆయుధాలకు, వాహనాలకు పూజలు నిర్వహించామన్నారు. జిల్లా పోలీసు యంత్రాంగం అహర్నిషలు ప్రజలకు అందుబాటులో ఉండి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకొనేలా దుర్గా మాత కరుణా, కటాక్షాలు అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడు పోలీసువారిపై ఉండాలని ఎస్పీ, కోరారు. ఎస్పీ జిల్లా పోలీసు అధికారులకు,సిబ్బందికి, ప్రజలకు వారి వారి జీవితాలలో ఈ విజయదశమి శాంతి సౌభాగ్యాలను విలసిల్లేలా ఆ దుర్గమ్మ ఆశీస్సులు అందించాలని దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ సతీమణి తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు, బండి అపర్ణ, వనపర్తి సాయుధ దళ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు,వనపర్తి సీఐ, కృష్ణయ్య, కొత్తకోట సీఐ,రాంబాబు, స్పెషల్ బ్రాంచ్ సీఐ,నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, శ్రీనివాస్, అప్పలనాయుడు, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు, వినోద్, సురేందర్, మగ్దూం బారి, జిల్లాలోని ఎస్సైలు, సాయుధ దళ పోలీసు సిబ్బంది, మహిళ సిబ్బంది జిల్లా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులది కీలక పాత్ర

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 30 (నిజం చెపుతాం)మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించి వారి బాధ్యతల పై దిశా నిర్దేశం చేశారు.ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు రిటర్జింగ్ అధికారులది కీలక బాధ్యత ఉంటుందని తెలిపారు. స్థానిక ఎన్నికలు వనపర్తి జిల్లాలో రెండు విడతల్లో నిర్వహించడం జరుగుతుందని, మొదటి విడత ఎన్నికల నిర్వహణకు అక్టోబర్ 9న నోటిఫికేషన్ విడుదల చేసే బాధ్యత రిటర్నింగ్ అధికారులదే అన్నారు. అంతకంటే ముందుగానే రిటర్నింగ్ అధికారి కార్యాలయం ఏర్పాటు చేసుకోవాలని తగిన సిబ్బంది, గోడ గడియారం, వంద మీటర్ల హద్దు సూచించే బౌండరీ ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. నోటిఫికేషన్ ను ఆర్. ఒ కార్యాలయం, కలెక్టరేట్ నోటీస్ బోర్డు పై పెట్టాల్సి ఉంటుందన్నారు. మొదటి విడత ఎన్నికలకు అక్టోబర్ 9 నుండి 11వ తేదీ వరకు ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుంది. రెండవ విడత ఎన్నికలకు అక్టోబర్ 13 నుండి 15వ తేదీ వరకు నామినేషన్ల ప్రక్రియ ఉంటుంది. నాలినేషన్ ప్రక్రియను వీడియోగ్రఫీ చేయించాలని, నామినేషన్ పత్రంలో అభ్యర్థి ఏమైనా తప్పులు చేసిన, సంతకాలు లేకున్నా, తగిన ధృవ పత్రాలు జత చేయకున్నా రిటర్నింగ్ అధికారి గుర్తించి సరి చేయించాలని, నామినేషన్ సాధ్యమైనంతవరకు రిజెక్ట్ కాకుండా చూడాలని ఆదేశించారు. ఏదైనా ధ్రువపత్రం జతచేయని పక్షంలో నిర్దుష్ట సమయంలో అభ్యర్థికి నోటీస్ జారీ చేయాలని, సకాలంలో ధృవీకరణ పత్రం సమర్పించని పక్షంలో మాత్రమే నామినేషన్ రిజెక్ట్ చేయాలని సూచించారు.నామినేషన్ వేసేందుకు 100 మీటర్ల పరిధిలో కేవలం ఒకే ఒక వాహనం వచ్చేందుకు అనుమతి ఉంటుంది. నామినేషన్ వేసేందుకు ఆట. ఒ గదికి ముగ్గురు కన్నా ఎక్కువ మంది వెళ్లడానికి వీలు లేదని నియమావళి వివరించారు.నామినేషన్ ఉపసంహరణ అనేది నిర్దిష్ట తేదీ నాడు నిర్దిష్ట సమయంలో మాత్రమే ఉపసంహరణకు అనుమతి ఇవ్వాలని సూచించారు.గుర్తులు కేటాయింపు అనేది సైతం నిబంధనలకు అనుగుణంగా కేటాయించాల్సి ఉంటుందని తెలిపారు. గుర్తులు కేటాయింపు విషయంలో గుర్తింపు పొందిన పార్టీల గుర్తులు బి.ఫారం ఇచ్చిన అభ్యర్థులకు కేటాయించి స్వతంత్ర అభ్యర్థుల విషయంలో అభ్యర్థి పేరుకు తెలుగు అక్షరాలకు అనుగుణంగా గుర్తులు కేటాయించాల్సి ఉంటుంది.ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులది చాలా కీలక పాత్ర ఉంటుందని, అందువల్ల ఎన్నికల నియమావళి ప్రతి పేజీ ప్రతి అక్షరాన్ని చదువుకొని అనుమానాలు నివృత్తి చేసుకోవాలని ఆదేశించారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య,అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్యా నాయక్, ఆర్డీఓ సుబ్రమణ్యం,రిటర్నింగ్ అధికారులు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# పుట్ట ఆంజనేయులుని పరామార్శించిన అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు సతీష్ యాదవ్..



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 30 (నిజం చెపుతాం)ఈ మధ్యనే సిపిఎం వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు సతీమణి మరణించిన విషయం తెలిసిందే. అయితే మేము సకాలంలో వనపర్తి లో లేకపోవడంతో ఆ కార్యక్రమానికి హాజరు కాలేకపోయినందున ఈరోజు ఆంజనేయులు సిపిఎం పార్టీ ఆఫీసులో ఉన్నారనీ తెలుసుకుని, పార్టీ ఆఫీసుకు వెళ్ళి కలిసి పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారి సతీమణి పార్థివ దేహాన్ని మెడికల్ కాలేజీకి ఇచ్చినందున వేలమంది విద్యార్థులకు విజ్ఞానాన్ని అందించే విధంగా ఆమె చనిపోయిన బ్రతికి ఉన్నట్లేనని, ఆంజనేయులు సమాజ స్ఫూర్తికి మేమంతా అభినందించడం జరిగిందని అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు డా" సతీష్ యాదవ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డాక్టర్ సతీష్ యాదవ్, బీఎస్పీ రాష్ట్ర నాయకులు గణపురం కృష్ణ, రాష్ట్ర బీసీ సంఘం కార్యదర్శి దేవరకొండ లతక్క, ప్రజా సంఘ నాయకులు %₹.% శ్యామ్, దయానంద్ ముదిరాజ్, వెంకటేశ్వర్లు, గౌని కాడి యాదయ్య, గంధం భరత్, రామస్వామి, నాగరాజు, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# తగ్గిన జీఎస్టీ బోర్డులు ప్రతి దుకాణంలో ఏర్పాటు చేయాలి..

**- వనపర్తి జిల్లా వినియోగదారుల సంఘం అధ్యక్షులు బంకల రవీందర్, క్యాట్కో మెంబర్.**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 30 (నిజం చెపుతాం)ఇటీవల కేంద్ర ప్రభుత్వం వివిధ వస్తువులపై తగ్గించిన జిఎస్టి వివరాలను తెలిపే బోర్డులను అన్ని దుకాణాల్లో ఏర్పాటు చేయాలని (క్యాట్కో) వనపర్తి జిల్లా వినియోగదారుల సంఘం అధ్యక్షులు బంకల రవి డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సుమారు 400 రకాల వస్తువులపై తగ్గించిన జిఎస్టి సెప్టెంబర్ 22 నుండి అమలులోకి వచ్చిన కారణంగా పాత నిల్వ ఉన్న వస్తువులను దుకాణా దారులు తగ్గించిన జిఎస్టి ప్రకారమే అమ్మకాలు జరపాలని లేనిచో వినియోగదారులు టోల్ ఫ్రీ నెంబర్ 1915 లేదా వాట్సాప్ నెంబర్ 88001915కి ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు. చేసిన వివరాలు కేంద్ర ప్రభుత్వానికి చేరుతాయని అన్నారు పాత స్టాక్ విషయంలో వచ్చే నష్టాన్ని దుకాణాల యజమానులు లేదా కంపెనీ యజమానులు భరించాలని ఆయన అన్నారు. ప్రతిరోజు వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని తగ్గిన జిఎస్టి వివరాలు తెలుసుకొని తగ్గిన జీఎస్టీ ప్రకారం అమలు చేయాలని అన్నారు.

# సబ్ రిజిస్టర్ గా ఎంపికైన నకరికంటి మధుకు సన్మానం



తొర్రూరు సెప్టెంబర్ 30(నిజం చెప్పుతాం) %ఎ%మండలంలోని మాటేడు శివారులోని కిష్టాపురం గ్రామానికి చెందిన నకిర కంటి శంకర్ కుమారుడు నకిరేకంటి మధు ఇటీవల విడుదలైన గ్రూప్-2 ఫలితాల్లో సబ్ రిజిస్టర్ గా ఎంపిక కావడంతో మంగళవారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గూడెల్లి రామచంద్రయ్య మధును, ఆయన తల్లిదండ్రులను శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తండ్రి రిక్షా కూలి, తల్లి వ్యవసాయ కూలిగా పనిచేసి చదివించారని అన్నారు. ప్రభుత్వ గురుకుల పాఠశాలలో పట్టుదలతో చదివి గ్రూప్-2 పరీక్షలో సబ్ రిజిస్టర్ గా ఎంపిక కావడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో దళిత వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెల్తూరి పూర్ణచందర్,స్థానికులు నకరికంటి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సాయిగూడెంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**- మహిళలకు బహుమతుల పంపిణీ**



ఆలేరు సెప్టెంబర్ 30 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని సాయిగూడెం లో ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ఆదేశాల మేరకు,స్థానిక నాయకుడు బయ్యా జ్ఞానేందర్ సహకారంతో సద్దుల బతుకమ్మ సందర్భంగా గ్రామ మహిళలకు బహుమతులు అందజేశారు.గ్రామంలో మహిళలు ఉత్సాహంగా బతుకమ్మను పేర్చి,సంప్రదాయ పద్ధతిలో ఊరేగింపుగా తీసుకువెళ్లారు.అనంతరం బతుకమ్మ పండుగలో భాగంగా ప్రత్యేకంగా నిర్వహించిన కార్యక్రమంలో మహిళలకు బహుమతులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపాధ్యక్షులు గ్యార సురేష్,చింతకాయ శ్రీనివాస్,మైల శ్రీశైలం,నల్లమాసా కృష్ణ,దంతురి వెంకటేష్,గ్యార గడిపే యాదగిరి,సంపత్ బయ్యా రాజు,బొడ్డు మల్లేష్,మైల ఆంజనేయులు,ఆలేటి రమేష్,బొడ్డు శివ,భీమగాని సాయిరాం,ముద్దేపాక వరప్రసాద్,కాంగ్రెస్ నాయకులు,గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.మహిళలకు బహుమతులు అందజేయడం ద్వారా పండుగ ఉత్సాహం మరింతగా పెరిగిందని గ్రామ ప్రజలు తెలిపారు.

# కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ నుండి కంటి అద్దాలను పంపిణీ





సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్30,(నిజం చెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి,ల ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించి అవసరం ఉన్నవారికి శంకర హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత కంటి పరీక్షలు,ఆపరేషన్ చేయించి కంటి పరీక్షలు చేయించుకున్న వారికి కండ్లజోడులను మంగళవారం నాడు 300 మంది కి కంటి అద్దాలను స్థానిక చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోపంపిణీ చేశారు.మానవసేవయే – మాధవసేవాంటూ పేదలు బడుగు బలహీన వర్గాల కు అండగా నేనున్నానంటూ ప్రతి విషయము లో దాతృత్వాన్ని చాటుకుంటున్న గొప్ప వ్యక్తి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్థానిక శాసనసభ్యులు వీరి సహకారంతో సేవా కార్యక్రమాలు పేదలకు అందించటం గొప్ప విషయమని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ చెప్పారు.ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ,డిసిసి కార్యదర్శి సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎండి అక్బర్ అలీ,మండల కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి,ఉప్పల విజయలక్ష్మి,మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ్మా ,గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు చిలువేరు కృష్ణ,బీసీ సెల్ మండల అధ్యక్షులు రత్తిపెల్లి యాదయ్య,కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చిలువేరు శంకర్,పత్రికా విలేఖరి సింగం కృష్ణ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు చిలుకూరి శ్రీనివాస్,మాజీ వార్డ్ మెంబర్లు ఉప్పరగోని యాదయ్య,మహేశ్వరం విఘ్నేశ్వర్,రాసమల్ల గాలయ్య,బలుగూరి శివ,అంతటి స్వామి గౌడ్,రేవనపల్లి గోపాల్,ఉప్పల రాజయ్య,రాసమల్ల వెంకటయ్య,రాస మల్ల సత్తయ్య,ఈసం శివకుమార్,జక్క నాగభూషణం,ఎర్రోళ్ల ముత్తయ్య,దూసరి వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ప్రమాదంలో చనిపోయిన గొర్రెల కాపరుల కుటుంబాలకు 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలి

**- గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఉడుత రవీందర్**

మునుగోడు సెప్టెంబర్ 30 (నిజం న్యూస్):ప్రమాదంలో చనిపోయిన గొర్రెల కాపరుల కుటుంబాలకు 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలి అని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఉడుత రవీందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని చౌటుప్పల్ రోడ్ లోని రేణుక ఎల్లమ్మ ఫంక్షన్ హాల్ లో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సాగర్ల మల్లేష్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొర్రెల మేకల పెంపకం దారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని మండిపడ్డారు వృత్తి పనిపై ఆధారపడి జీవిస్తున్న వృత్తిదారులుసామాజికంగా ,ఆర్థికంగా, రాజకీయంగా వెనకబాటుకు గురవడమే కాకుండా మన భవిష్యత్ తరాలకు అందాల్సిన విద్య వైద్యం లో వెనకబడి పోతున్నారని అన్నారు. వృత్తిని నమ్ముకుని జీవిస్తున్న వారికి వృత్తి కూడా మన నుండి దూరం చేయడానికి కుట్రలు జరుగుతున్నాయి తెలిపారు గొర్రెల మేకల పెంపకం దారులు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే మన వృత్తికి రక్షణ కల్పించాలి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలి అని అన్నారు. ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ రెండు లక్షలతో గొర్రెల పంపిణీ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. డీడీలు గట్టి పెండింగ్ లో ఉన్నటువంటి గొర్రెల పెంపకం దారులకు వెంటనే గొర్రెలు పంపిణీ చేయాలని కోరారు. మునుగోడు నియోజకవర్గంలో ఫ్రీజింగ్ చేసిన పెంపకం దారుల బ్యాంక్ అకౌంట్




లను వెంటనే ఫ్రీజింగ్ ఎత్తివేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.559, 1016 జీవోలను అమలు చేయాలి ఫారెస్ట్ భూములలో జీవాలను మేపకుండా వేధిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సంఘాలకు ఎన్నికలు నిర్వహించి,రాష్ట్ర ఫెడరేషన్ కు నిధులు కేటాయించి తద్వారా ప్రాథమిక సొసైటీలను అభివృద్ధి చేయాలని కోరారు. కుటుంబాలపై ఆధారపడ్డ రైతులు వ్యవసాయ కూలీలు విద్యార్థినీ విద్యార్థులు ఇతర రంగాల్లో పనిచేస్తున్నటువంటి కురుమ యాదవుల కుటుంబాల సమస్యలను కూడా చర్చించి భవిష్యత్తు పోరాటాలకు కార్యాచరణ రూపొందించడానికి ఈ మహాసభలు ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య ,గొల్ల కురుమ డోలు దెబ్బ రాష్ట్ర నాయకులు మాలిగా యాదయ్య , జిల్లా నాయకులు నెల్లికంటి రాఘవేంద్ర, ధనంజయ్, శివర్ల సత్తయ్య, ముక్కామల యాదయ్య, నెల్లికంటి నరసింహ, మర్రి రామలింగయ్య, మెట్టు నరసింహ, కంపె నరేష్ తదితరులు పాల్గొన్నారు...

# భారీ వర్షాలకు కొట్టుకుపోయిన లో-లెవల్ బ్రిడ్జి రాకపోకలు నిలిపివేత.!

భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్30:(నిజం చెపుతాం) (మహేష్)హైదరాబాద్ లో కురిసిన భారీ వర్షాలకు జూలూరు-రుద్రవెల్లి గ్రామం వద్ద ఉన్న లో-లెవల్ వంతెన పూర్తిగా ధ్వంసమైంది. వంతెన పైభాగం తీవ్రంగా దెబ్బతిని, పలుచోట్ల సిమెంట్, కాంక్రీట్ రోడ్డు కోతకు గురై పెచ్చులు ఊడిపోయాయి. ఈ బ్రిడ్జి ధ్వంసం కావడంతో జూలూరు మరియు రుద్రవెల్లి గ్రామాల మధ్య వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.ముఖ్యంగా మూసి నది ఉప్పొంగడం వల్ల లో-లెవల్ వంతెనల మీదుగా నీరు ప్రవహించడంతో ఈ పరిస్థితి తలెత్తింది. ధ్వంసమైన వంతెన వలన జూలూరుతో పాటు ఇతర అనుబంధ గ్రామాలకు చెందిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రమాద



తీవ్రత దృష్ట్యా, అధికారులు వెంటనే అప్రమత్తమై రాకపోకలను నిలిపివేశారు.అలాగే వెంటనే వంతెన మరమ్మత్తు పనులు చేపట్టాలని స్థానిక ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు..

# ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ - స్వచ్ఛ 2025

ఆలేరు సెప్టెంబర్ 30 (నిజం చెపుతాం)మేరా యువభారత్ యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో జరుగుతున్న స్వచ్ఛ భారత్ %-% స్వచ్ఛ 2025 కార్యక్రమంలో భాగంగా ఆలేరు ఫ్రెండ్స్ క్లబ్ సౌజన్యంతో శనివారం స్థానిక ఆవరణలో మొక్కల నాటకం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం మాజీ నాయకులు,గౌరవాధ్యక్షులుమంద సోమరాజు,తెలంగాణ రాష్ట్ర పెన్షనర్స్ అసోసియేషన్ ఎస్.టి.ఓ పరిధి ప్రధాన కార్యదర్శి పరిగల రాములు ప్రత్యేకంగా పాల్గొని మొక్కలు నాటడం జరిగింది.ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు,రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ పూల నాగయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పూల చంద్రకుమార్ కమాండర్,రాహుల్,తేజ,వంశీ,ఈశ్వర్,రవి,కిరణ్,యాదగిరి,దేవయ్య తదితర ప్రముఖులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రసంగించిన నాయకులు మన పర్యావరణాన్ని రక్షించుకుంటేనే ప్రకృతి మనల్ని కాపాడుతుంది అని హితవు పలికారు.నేటి అసాధారణ వాతావరణ పరిస్థితులు మరియు మారుతున్న జీవన శైలులు పచ్చదనం అవసరాన్ని మరింతగా గుర్తు చేస్తున్నాయని పేర్కొన్నారు.పచ్చదనం,పరిశుభ్రత



అనేవి ప్రతి ఒక్కరి జీవనంలో అంతర్భాగమని,సమాజం సహజ వాతావరణంలో కొనసాగాలంటే యువతరం ప్రకృతిని పునరుద్ధరించే బాధ్యత తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లక్ష్యం సత్య భారత్ %-% స్వచ్ఛతా హి సేవా 2025 విజయవంతం కావడానికి ప్రతి పౌరుడు తన వంతు పాత్ర పోషించాలని,పచ్చని పరిసరాలే భవిష్యత్ తరాలకు శాశ్వత సంపద అవుతాయని నేతలు హామీ ఇచ్చారు.

# నెల్లికుదురు మండలం నరసింహులగుడెం వద్ద ద్విచక్ర వాహన ప్రమాదం

- ఒకరికి తీవ్ర గాయాలు ప్రాణపాయ స్థితి నుండి కాపాడిన 108 అంబులెన్స్ సిబ్బంది పైలట్ సుధాకర్, ఈఎంటీ సంతోష్

నెల్లికుదురు సెప్టెంబర్ 30(నిజం చెప్పుతాం)నెల్లికుదురు మండలంలోని నరసింహులగుడెం స్టేజ్ సమీపంలో ఈ రోజు రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ద్విచక్ర వాహనం స్కిడ్ కావడంతో ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న వెంటనే 108 అంబులెన్స్ సిబ్బంది పైలట్ సుధాకర్, ఈఎంటీ సంతోష్ సంఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన వ్యక్తికి తక్షణమే ప్రథమ చికిత్స అందించారు. అనంతరం బాధితుడిని సమీప ఆసుపత్రికి తరలించారు.



# స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి టిడిపి సిద్ధం

**- టిడిపి సీనియర్ నాయకులు వట్టంనారాయణ దొర**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: మణుగూరు సెప్టెంబర్ 30 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: మణుగూరులో టిడిపి సీనియర్ నాయకులు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు టీడీపీ బలంగా సిద్ధమవుతోందని పార్టీ నాయకులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నేత వట్టంనారాయణ దొర మాట్లాడుతూ, ప్రజల ఆశలు నెరవేర్చే దిశగా టీడీపీ బలమైన వ్యూహరచన చేపట్టిందని పేర్కొన్నారు.గ్రామ పంచాయతీలు, మండల పరిషత్, జిల్లా పరిషత్ స్థానాల్లో గెలుపు సాధించేలా పార్టీ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రజలతో మమేకం కావాలని ఆయన



పిలుపునిచ్చారు. ప్రజల అభీష్టమే తమకు దిశానిర్దేశమని, అభివృద్ధి %-% సంక్షేమమే టీడీపీ లక్ష్యమని వట్టంనారాయణ దొర స్పష్టం చేశారు. స్థానిక స్థాయిలో యువత, మహిళలు, రైతులు పెద్ద ఎత్తున తమకు మద్దతు ఇస్తున్నారని, ఆ విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా సమిష్టిగా కృషి చేస్తామని ఆయన తెలిపారు. త్వరలోనే అభ్యర్థుల ఎంపికను పూర్తి చేసి, శక్తివంతమైన ఎన్నికల యుద్ధానికి సిద్ధమవుతున్నామని తెలిపారు.

# స్వచ్ఛతా హీ సేవ లో భాగంగా వివిధ కార్యక్రమాలు..





రామగుండం సెప్టెంబర్ 30, (నిజం న్యూస్) స్వచ్ఛతా హీ సేవా లో భాగంగా..మంగళ వారం పూల వ్యర్థాలను గౌతమి నగర్ లోని క%శీ%పోస్ట్ యార్డ్ కు రామగుండం నగర పాలక సంస్థ తరలించింది.కంపోస్ట్ యార్డ్ లో వీటిని సేంద్రీయ ఎరువుగా మార్చనున్నారు. సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ తదితరులు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

# అమ్మవారి ఆశీస్సులతో అందరం బాగుండాలి





**- వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 30 (నిజం చెపుతాం)దుర్గామాత ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో బాగుండాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి కోరారు.మంగళవారం రాజపేట, ఏదుల, చెన్నారం, గోపాల్పేట, పొల్కేపహాడ్, బుద్ధారం గ్రామంలో శరన్నవరాత్రుల్లో భాగంగా గ్రామాల్లో ప్రతిష్టించిన దుర్గ మాత మండపాలను సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా మండపాల వద్ద ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు గ్రామస్తుల కోరిక మేరకు ఏదుల గ్రామంలోని పురాతన ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తాననిఎమ్మెల్యే పేర్కొన్నారు.కార్యక్రమంలో గోపాల్పేట ఉమ్మడి మండలం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సత్యశీల రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పర్వతాలు, ఏదుల గ్రామ కాంగ్రెస్ నాయకులు సుఖేందర్ రెడ్డి, నాయకులు కొంకి వెంకటేష్, యాపర్ల రాంరెడ్డి, మధుసూదన్ గౌడ్, సురేష్ గౌడ్, సురేందర్, జానకి రాములు, రమేష్, శివన్న, అబ్దుల్లా, అచ్యుత రామారావు, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భగవాన్ దాస్ కాలనీ అమ్మవారి సన్నిధిలో మహా అన్నదాన కార్యక్రమం

**- సద్దుల బతుకమ్మకు భారీ ఎత్తున హాజరైన మహిళలు...**

సెప్టెంబర్ 30 (నిజంచెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలంలో భగవాన్ దాస్ కాలనీ లో సద్దులబతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. అమ్మవారి ఆలయం వద్ద అమ్మవారు సరస్వతి అలంకరణలో దర్శనమిచ్చారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. 1200 మందికి పైగా భక్తులు అన్నదానం లో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.హొ తీరొక్క పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను మహిళలు కూడళ్లకు తీసుకువచ్చి గుంపులుగా చేరి పాటలతో, ఆటలతో హోరెత్తించారు. ,ఆడపిల్లల నుంచి పెద్దవారిదాకా అందరూ ఉత్సాహంగా పాల్గొని పండుగను జాతర వాతావరణంలో కొనసాగించారు. ప్రతి ఇంటి మహిళలు తమ ఇళ్లలో తయారు చేసిన బతుకమ్మలను రంగుల పూలతో అలంకరించి తీసుకువచ్చారు. పూల సువాసన, పాటల రాగాలు, చప్పట్ల శబ్దాలతో ప్రాంతమంతా ఉత్సవ వాతావరణాన్ని సంతరించుకుంది. మహిళలు ఒకే తీరులో వలయంగా కూర్చుని ఆటలాడటం, పాటలు పాడటం చూసి చిన్నారులు కూడా ఉత్సాహంతో పాల్గొన్నారు. సద్దుల బతుకమ్మ వేడుకల్లో స్థానికులు భారీ ఎత్తున పాల్గొని ఒకరితో ఒకరు శుభాకాంక్షలు పంచుకున్నారు. అంతా పూల వర్ణాలతో మెరిసిపోతూ సద్దుల బతుకమ్మ జాతర ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో కుంజా ధర్మా, భూక్యా రంగా, ముగడ





హరినాథ్, ఎస్కే సిరాజ్, ఆడబాల వెంకటేశ్వర్లు, ప్రియ, సున్నం భూలక్ష్మి, తెల్లం సునీత, కే రామకృష్ణ, శ్రీదేవి, పి రాంబాబు, జ్యోతి, అరుణ, కే శ్రీను, నిర్మల, రామకృష్ణ, వీరమణి,నాగేశ్వర రావు, సుదర్శన్, రామాచారి, స్వరూప, సుశీల, లీలావతి, సాయి, ప్రియాంక, రమణమ్మ, క్రిష్ణ ప్రియ,ఉష, వాణి, రమణ, కమల, యశోద, మీనా, గణేష్, బి రాజేశ్వరి, సమ్మక్క సారక్క దేవుడమ్మ, మహేష్, సంతోష్,హరికృష్ణ, గోపాల కృష్ణ, లత, రమ్య, జయ, మని, భక్తులు మరియు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# శివలింగాపురంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ సెప్టెంబర్ 30 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం శివలింగాపురం గ్రామంలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామ మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో, వివిధ రకాల పువ్వులతో బతుకమ్మలను అలంకరించి ఊరంతా ఉత్సాహంగా పాడుతూ, నృత్యాలు చేస్తూ పాల్గొన్నారు.బతుకమ్మ చుట్టూ ఆడిపాడిన మహిళలు, బాలికలు "బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో" అంటూ ఊరంతా సందడి చేశారు. స్థానిక పెద్దలు, గ్రామ కమిటీ సభ్యులు ఈ వేడుకల్లో పాల్గొని మహిళలను



అభినందించారు. బతుకమ్మను నదిలో నిమజ్జనం చేసి కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబిస్తుందని, ప్రతి ఇంటిలో సంప్రదాయంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.



# తెలంగాణ సాంప్రదాయ సద్దుల బతుకమ్మ సంబరాలు

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నిజం న్యూస్ సెప్టెంబర్ 30నిజాంసాగర్ మండల కేంద్రంలో నర్సింగ్ రావు పల్లి గ్రామ విలేజ్ లో తెలంగాణ సాంప్రదాయ పద్ధతిలో సద్దుల బతుకమ్మ పండుగ మంగళవారం రోజున బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు మరియు వికలాంగుడు అయినటి సుబ్బురి సాయిలు 30 సంవత్సరాల నుండి 6 అడుగుల బతుకమ్మను గునుక పువ్వుతో తంగేడు పువ్వుతో అలంకరించి గ్రామం విలేజ్ లో అతి పెద్ద బతుకమ్మగా ఘనంగా పేర్చి గ్రామ పెద్దలు వికలాంగుడు అంటి కూడా తెలంగాణ సాంప్రదాయ పద్ధతిగా బతుకమ్మను ఎంతో ప్రేమగా బతుకమ్మ ను పూజించి భక్తిశ్రద్ధలతో ఘనంగా సంబరాలు చేసుకున్నారు మరియు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అజయ్ రెడ్డి ఎస్సీ సెల్ కన్వీనర్ జగన్ వీరు 30 సంవత్సరాల కొద్దిగా తెలంగాణ సాంప్రదాయ పద్ధతిగా బతుకమ్మను అతని భక్తి శ్రద్ధలకు మెచ్చి శాలువా సన్మానం చేయడం జరిగింది మరియు ఈ కార్యక్రమంలో యువకులు గ్రామ పెద్దలు అక్క చెల్లెలు పాల్గొన్నారు

## దేవి శరన్నవరాత్రి ఉత్సాహాలు



నేరడిగొండ సెప్టెంబర్ 30(నిజం చెపుతాం ) నేరడిగొండ మండలం లోని కుప్టి-కే గ్రామం లో శరన్నవరాత్రి ఉత్సహాల్లో భాగంగా మండలంలోని కుప్టి- కే గ్రామంలో దుర్గామాత బోనాల పండుగ సందర్భంగా వీధుల గుండా ఊరంతా తిరుగుతూ ఆడపడుచులు చిన్నలు పెద్దలు ఊరిలో గల పోచమ్మ మైసమ్మ ఆలయాలలో బోనాలు సమర్పించి ఊరికి మంచి జరగాలని సకల సంపదలు పాడిపంటకు కొదవ లేకుండా చూడాలని సకల దేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు ఇందులో బోమ్మడి పద్మావతి, ఆకుల సోని, అంబకంటి రోజా, బోమ్మడి సోనీ, ఊరి పెద్దలు చిన్నలు తదితరులు పాల్గొన్నారు

## బీర్లగొంది గ్రామాన్ని సందర్శించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



బోథ్ సెప్టెంబర్ 30,(నిజం చెపుతాం) మండలంలోని బీర్లగొంది గ్రామాన్ని మంగళవారం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సందర్శించారు. గ్రామస్తులు తమ ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే గ్రామానికి విచ్చేసిన సందర్భంగా పూల వర్షంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దుర్గమాతను దర్శించుకొని బోగ్ సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి చేసే బాధ్యత తనదని తప్పకుండా గ్రామంలో అన్ని సౌకర్యాలు కల్పిస్తానని తెలిపారు. వీరి వెంట మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు







### - సుందరయ్య నగర్ కనకదుర్గ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ సెప్టెంబర్ 30 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు సుందరయ్య నగర్‌లో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా, ఆనందోత్సాహాలతో జరిగాయి. తెలంగాణ సాంప్రదాయ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను స్థానిక మహిళలు పూలతో అలంకరించి పాటలు పాడుతూ సంబరంగా జరిపారు. సుందరయ్య నగర్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో చిన్నా%-%పెద్దా తేడా లేకుండా మహిళలు సమూహాలుగా చేరి పూలతో బతుకమ్మలు సిద్ధం చేసి నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. రంగురంగుల పూలతో తయారైన బతుకమ్మల చుట్టూ మహిళలు సంప్రదాయ గీతాలు ఆలపించగా, వేదిక మొత్తం పండుగ వాతావరణాన్ని తలపించింది. ఈ సందర్భంగా సుందరయ్య నగర్ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ, "బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక. ప్రతి ఇంట్లో ఆనందం నింపే బతుకమ్మను ఘనంగా నిర్వహించడం మాకు గర్వకారణం" అని పేర్కొన్నారు. స్థానిక ప్రజలు, యువత మరియు చిన్నారులు కూడా ఉత్సాహంగా పాల్గొని పూలతో కళకళలాడే బతుకమ్మ చుట్టూ ఆటపాటలతో సందడి చేశారు. చివరగా బతుకమ్మలను సంప్రదాయంగా ఊరేగింపుగా తీసుకెళ్లి నీటిలో నిమజ్జనం చేశారు. సుందరయ్య నగర్‌లో నిర్వహించిన ఈ వేడుకలు పండుగ వాతావరణం నెలకొంది ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అక్కినపల్లి సత్యనారాయణ సుధా వెంకటేశ్వర్లు ఎడారి శ్రీను మేదరమెట్ల యాదగిరి తాళ్ల పల్లి రాహుల్ నక్క సురేష్ లక్ష్మి శెట్టి ప్రసాద్ రామరాజుల నగేష్ చక్రధర్ ముక్కెర సత్యనారాయణ సామ మధుసూదన్ రెడ్డి చీమల సతీష్ నరసయ్య బంటి అశోక్ ల్యాబ్ వెంకట్ బంకు శివ నాగరాజు మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చెయ్యాలి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్




ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 30 (నిజం చెపుతాం)జిల్లాల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా పరిషత్, గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఎన్నికల నిర్వహణకు అంశాలపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతీ అధికారి ఎలక్షన్ కోడ్ తప్పనిసరిగా పాటించాలని పేర్కొన్నారు. ఎన్నిలక కోడ్ అమలులో ఉన్నందున గ్రామాల్లో ఎటువంటి రాజకీయ ఫ్లెక్సీలు, వాల్ పెయింటింగ్స్ ఉండకూడదని అన్నారు. రాజకీయ పార్టీల కార్యక్రమాలకు అధికారుల అనుమతి తప్పనిసరి అని స్పష్టం చేశారు. అభ్యర్థుల ఎన్నికల వ్యయానికి సంబంధించిన వివరాలను అధికారులు పర్యవేక్షించాలని చెప్పారు. అంతర్రాష్ట్ర సరిహద్దుల వద్ద ఇప్పటికే చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని, అధికారులు ఎప్పటికప్పుడు చెక్ పోస్టులను తనికి చేస్తూ ఉండాలని చెప్పారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేందుకు ఎఫ్ఎస్టి, వీఎస్టి, ఎస్ఎస్టీ బృందాలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని వివరించారు. రూట్ అధికారులు పోలింగ్ కేంద్రాలకు ముందుగానే వెళ్లి, ఆయా మార్గాల్లో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయేమో చూడాలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఇబ్బందులు కలుగకుండా మౌలిక వసతులు కల్పించాలని చెప్పారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు విస్తృత శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీవో రత్నకళ్యాణి, జెడ్పీ సీఈవో గోవింద్, డిపిఓ శ్రీనివాస్, సిపిఓ జీవరత్నం, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో ఖానాపూర్ నియోజకవర్గం అంతటా విజయ ఢంకా మోగిద్దాం!!

### - మళ్ళీ కేసీఆర్ పాలననే కోరుకుంటున్న రాష్ట్ర ప్రజానీకం

### - భూక్యా జాన్సన్ నాయక్ - బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్



జన్నారం,సెప్టెంబర్ 30,(నిజం చెపుతాం న్యూస్)ఈరోజు ఖానాపూర్ నియోజకవర్గం కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో ఆయా మండలాల వారిగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా పాలనలో గ్రామాల్లో తీవ్రమైన వ్యతిరేకత వచ్చిందని రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు దృష్ట్యా పార్టీ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. ఆరు గ్యారంటీలు అమలు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అట్టర్ ఫ్లాప్ అయిందని ముఖ్యంగా రైతుల యూరియా కోసం పడుతున్న కష్టాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని గత బీఆర్ఎస్ పార్టీ హయాంలో కేసీఆర్ గారు రైతులను గుండెల్లో పెట్టుకొని చుసుకున్నారని. కాంగ్రెస్ నాయకులు ప్రజల వద్దకు వెళ్ళి ఓటు అడిగే పరిస్థితి లేదని మనం ఉద్యమాత్మకంగా పోరాడి కాంగ్రెస్ దొంగ హామీలను ప్రజల్లో ఎండగట్టాలన్నారు. అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలకు చేసిన మోసాన్ని వివరించాలన్నారు. అలాగే కేసీఆర్ ప్రభుత్వంలో ఖానాపూర్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజల్లో బలంగా వినిపించాలి. కార్యకర్తలు నిత్యం ప్రజల్లో ఉండి ప్రజల సమస్యలు తెలుసుకొని వారికి అండగా నిలిచి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. నాయకులంతా సమన్వయంతో పని చేసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు కృషి చేయాలన్నారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ జెండా ఖానాపూర్ నియోజకవర్గంలో ఎగురవేయడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కనువింపు చేసిన బోనాల జాతర నేరడిగొండ



సెప్టెంబర్ 30( నిజం చెపుతాం) నేరడిగొండ మండలంలోని కుమారి గ్రామంలో గల దుర్గాదేవి నవరాత్రులలో భాగంగా బోనాల పండుగ అంగ రంగ వైభవంగా జరిగింది పోతరాజుల నృత్యాల వేషధారణలతో మందుల గంగాధర్, పోతాగంటి గంటి గజ్జన్న, లు అందర్నీ ఆకట్టుకున్నారు ఊరు వాడ ఏకమై చిన్నలు పెద్దలు తేడా లేకుండా ఆడబిడ్డలు ఉపవాసాలు ఉండి నియమనిష్ఠలతో బోనాలు ఎత్తుకొని వీధుల గుండా ఊరంతా తిరుగుతూ పోచమ్మ,సరళమ్మ, మైసమ్మ, హనుమాన్, ఆలయాలలో పూజలు చేసి బోనాలు సమర్పించి ఊరువాడ సల్లగా ఉండాలని గ్రామంలో పాడి పంటలకు కొదవ లేకుండా చూడాలని సకల దేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు ఇందులో గ్రామస్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బి ఎస్ పి, బోథ్ ఎమ్మెల్యేకు పోటీ చేసిన అభ్యర్థి మెస్రం జంగుబాపు

### - పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన మాజీ ఎంపీ సోయం బాపురావు , బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్

నేరడిగొండ సెప్టెంబర్ 30( నిజం చెపుతాం) నేడు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని మాజీ ఎంపీ, రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపురావు క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బి ఎస్ పి పార్టీ నుండి బోథ్ ఎమ్మెల్యే అభ్యర్థిగా గత ఎన్నికల్లో పోటీ చేసిన మెస్రం జంగుబాపు ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించిన ఆదిలాబాద్ మాజీ ఎంపీ, రాజ్ గోండ్ సేవ్ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపురావు, బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్. ఈ సందర్భంగా మెస్రం జంగుబాపు మాట్లాడుతూ బోథ్ నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చూసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నాని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు పాటుపడుతున్నాని ఆయన అన్నారు. మాజీ ఎంపీ సోయం బాపురావు, బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ మాట్లాడుతూ ఖచ్చితంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం అని ఆదిలాబాద్ జిల్లా జెడ్పీ పీఠం కైవసం చేసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆదిలాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య,విచర్ విభాగ్ తెలంగాణ కోఆర్డినేటర్ తులా అరుణ్, ఇచ్చోడ మార్కెట్ కమిటీ చేర్మెన్ కుమురం కోటేష్, జాలికే పాండురంగ, లింగ రెడ్డి తదితరులు ఉన్నారు.




## కొత్తపేట గ్రామంలోని ఆదివాసీల ఆధ్వర్యంలో అంగరంగవైభవంగా బతుకమ్మ వేడుకలు!!



జన్నారం,సెప్టెంబర్ 30,(నిజం చెపుతాం న్యూస్) జన్నారం మండలంలోని కొత్తపేట గ్రామపంచాయతీ పరిధిలోని కొలాంగూడ కాలనీలో సద్దుల బతుకమ్మ పండుగ సంబరాలు అంబరాన్నంటాయి. మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై సోమవారం రోజున సద్దుల బతుకమ్మ తో ముగిసాయి. ఆదివాసీలు సాంప్రదాయం ప్రకారం బతుకమ్మ పండుగను నిర్వహించారు. ఆడపడుచులంతా ఒకే రంగు చీర కట్టుకొని,రంగ రంగ పూలను తలపై పెట్టుకుని,తెలంగాణ సంస్కృతికి నిదర్శనంగా వారు నిలిచారు. తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ అతిపెద్ద పండుగని మహిళలు ఉన్నారు. గత రెండు మూడు సంవత్సరాల నుంచి ఈ యొక్క బతుకమ్మ వేడుకలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని మరియు ప్రతి సంవత్సరం ఇలాంటి వేడుకలను జరుపుకుంటామని వారు తెలియజేశారు. సద్దుల బతుకమ్మలో సాధన రోజుల కంటే ఎక్కువ మంది బతుకమ్మ తయారు చేసిన దసరా నవరాత్రులను పురస్కరించుకొని జరిగే తొమ్మిది రోజుల బతుకమ్మ ఉత్సవాలు సోమవారం సద్దుల బతుకమ్మతో ముగియగా మండల వ్యాప్తంగా బతుకమ్మ ఉత్సవాలు ఆయా గ్రామాలలో ఘనంగా నిర్వహిస్తున్నారు. భాజా భజంత్రీల మధ్యన బతుకమ్మను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో గున్నాల ప్రసాద్ గౌడ్,కొలాంగూడా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఆనంద్ రావు,రాము తదితరులు పాల్గొన్నారు...

## చిన్న ధన్నూర్ గ్రామంలో దుర్గామాత ఆలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్



నేరడిగొండ సెప్టెంబర్ 30(నిజం చెపుతాం) బోథ్ మండలంలోని చిన్న ధన్నూర్ గ్రామంలో గల దుర్గామాత ఆలయాన్ని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు సందర్శించి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు. యువకులు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ని సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ ముందుగా ప్రజలందరికి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. అందరూ ఐక్యమత్యంగా భక్తి శ్రద్ధలతో పండుగ జరుపుకోవాలని అన్నారు. వీరి వెంట మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ఐలమ్మ పోరాటాన్ని నేటి బీసీలు ఆత్మ

**- గౌరవపోరాటంగా,తీసుకొని ముందుకెళ్లుదాం**
**- తెలంగాణ బీసీ ఉద్యమ నేత సుంకెటపోశెట్టి**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 30 (నిజం చెపుతాం)భైంసా మండలం లోని మహాగాం గ్రామంలో చిట్యాల చాకలి ఐలమ్మ 130.వ.జయంతి వారోత్సవాలనుస్తానిక, రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇకార్య క్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రజక ఉ ద్యమ వేదిక రాష్ట్ర కో ఆర్డినేటర్ సుంకేట పో శెట్టి పాల్గొని ప్రసంగించారుఈసందర్భంగా, ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రైతాంగ పోరాట యోధురాలు చిట్యాల చాకలి ఐలమ్మ జీవిత కాలంలో బడుగు బలహీన వర్గాల కు, ఆనాటి నిజాం పాలన లొ సామంత రాజులు అయిన ఆధిపత్యఅగ్రకుల భూస్వామి అయిన విసునూరు రాంచంద్రారెడ్డిదొర ఆయన ఏలుబడిలో ఉన్న ప్రాంతంలో అణగారిన వర్గాల ప్రజల్ని హింసిస్తూ వేధిస్తూ ఉండేవాడు.ఆప్రాంతానికిచేందిన, చాకలి ఐలమ్మ తన కుల వృత్తి అయిన చాకలి పని చేస్తూ తన కుటుంబాని పోషించుకునేది, తన కుటుంబం పెద్దది కావటంతో ఆర్థిక ఇబ్బందులు రావడం తొ అక్కడ ఉన్న కొండలరావు అనే భూస్వామి దగ్గర కొంత భూమిని కౌలుకు తీసుకొని సాగుచేసేది. పంట చేతుకు వచ్చే సమయం లో అక్కడనియంతలా వ్యవహరించే, అగ్రకుల భూస్వామి విసునూరు రాంచంద్రారెడ్డిదొర సైన్యం ఐలమ్మ ను సుంకం పన్నుకట్టాలని హెచ్చరికలు జారి చేశారు. ఇట్టి హెచ్చరికలను, ఖాతరు చేయకుండా ఐలమ్మ ఎదురు తిరగడం జరిగినది. ఈవిషయాన్ని విసునూరు రాంచంద్రారెడ్డిదొర సైనికులు ఆయనకు ఐలమ్మ తిరుగు బాటు గురించి వివరించడంతో,ఆగ్రహం చెందిన విసునూరు రాంచంద్రారెడ్డిదొర ఐలమ్మ ఇంటిపై దాడి చేయడంతొ ఎదురు దాడికి పాల్బడిన ఐలమ్మ రోకలి దుడ్డుతొ దొర సైన్యాన్ని ఎదురించి అక్కడ ఉన్న సన్నకారు రైతులకు ధైర్యశాలిగా నిలిచారు ఐలమ్మ సామాజిక స్ఫూర్తి పోరాటానికి అక్కడ ఉన్న పేద రైతులు, బడుగు బలహీనవర్గాలు ఐలమ్మ పోరాటానికి మద్దతు పలకడం తొ అనాటి తెలంగాణ రైతాంగ పోరాటం యావత్ దేశానికే ఆదర్శంగా నిలవడం జరిగినది. కావున ఆనాటి కాలంలో స్వేచ,స్వాతంత్రం లేదు అయిన ధైర్య సాహసాలతొ ఒక బలహీన వర్గాల మహిళా ఐలమ్మ చేసిన త్యాగాలను నేటి తరం బహుజన ప్రజలు సామాజిక న్యాయం,ఆత్మగౌరవం, రాజ్యాది కారం కోసం కల్సి కట్టుగా రానున్న స్తానిక ఎన్నికలల్లో బీసీ లకు, రావాల్సిన న్యాయపరమైన, వాటా కోసం పోరాడి అధికారం చేజిక్కించు కున్నప్పుడే ఐలమ్మ కు నిజమైన నివాళు లు అర్పించిన వారుతామని, సుంకేట పో శెట్టి అన్నారు. ఇ కార్య క్రమంలో రజక సంఘం నాయకులు, లక్ష్మణ్, చినయ్య భూమన, పో శెట్టి లతో పాటు గ్రామ తాజా మాజీ సర్పంచ్, రాకేష్, మాజీ సర్పంచ్ చినన్న, మాజీ ఎంపీ టీ సీ, గ్రామ విడిసి నాయకులు, వివిధ కుల సంఘాలనాయకులు పాల్గొని ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

# జ్యోతిరావు పూలే స్ఫూర్తితో కుల నిర్మూలనకు కృషి చేద్దాం

**- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జగన్ సింగ్,**




ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 30 (నిజం చెపుతాం) జ్యోతిరావు పూలే స్ఫూర్తితో కుల నిర్మూలనకు కృషి చేద్దామని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జగన్ సింగ్. పిలుపునిచ్చారు. సోమవారం రోజున ఆదిలాబాద్ రూలర్ మండలంల నిస్సాన్ ఘాట్ లో జిల్లా సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే 1873 సెప్టెంబర్ 24న సత్యశోధకు సమాజ్ అనే సంస్థను ఏర్పాటు చేసి అంటరానితనం పోవాలని దేశంలో కుల నిర్మూలన జరగాలని పోరాడాడు అని అన్నారు.మన దేశం ఎంతో అభివృద్ధి అయినది అని అనుకున్నా నేటికీ కుల భావనలు కొనసాగుతున్నాయి అన్నారు. కుల అణచివేతతో పాటు దోపిడీ, పీడనను వివక్షను నేటి పాలకులు ముఖ్యంగా బీజేపీ నాయకత్వంలో మోడీ ప్రభుత్వం కొనసాగిస్తుందని అన్నారు. కులాలను, మతాలను ప్రోత్సహించి అధికారాన్ని కాపాడుకుంటున్నారని, నిజమైన ప్రజా సమస్యలను పరిష్కరించలేకపోతున్నారని విమర్శించారు. కనుక ప్రజలు జ్యోతిరావు పూలేని స్ఫూర్తిగా తీసుకొని కుల నిర్మూలనకు మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపందా నాయకులు.ఆశోక్ సాయి.రాకేష్.నితిన్.రాజేశ్వర్ టేకం.లక్ష్మి ఆత్రం జంగు కొమురవాణిత లక్ష్మణ్ ఆత్రం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఇందిరమ్మ ఇళ్ళను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావు



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 30 (నిజం చెపుతాం)దిలావర్పూర్ మండలం న్యూ లోలం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ళను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడారు. త్వరగా నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని ప్రభుత్వం నుండి అందించే ఐదు లక్షల రూపాయలను విడతలవారీగా లబ్ధిదారులకు అందిస్తుందని అన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇందిరమ్మ నూతన గృహాలను నిర్మించిందని గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నూతన గృహాలను నిర్మించలేదని మళ్లీ ఇందిరమ్మ రాజ్యంలోనే నూతన గృహాలను నిర్మించి పేదవారికి బహుమతిగా ఇస్తుందని అన్నారు. ఎవరైనా నిరుపేదలు డబ్బు లేకుండా ఉన్నట్లయితే సమాఖ్య సంఘాల నుండి లక్ష రూపాయల రుణం తీసుకునే అవకాశం ప్రభుత్వం కల్పిస్తుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి,మాజీ ఎంపీపీ పాల్దే అనిల్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవేందర్ రెడ్డి, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ అంగూరి మహేందర్, శ్రీ కదిలి పాప హరేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ నర్వాడే వెంకట రావు, కాల్వ దేవస్థానం ఆలయ ధర్మకర్త నర్సయ్య, సప్పుల రవి, అరుగుల రమణ, గోవిందుల మహేష్ తదితరులు పాల్గొన్నారు

# బాల్యమిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

మాద్గుల సెప్టెంబర్ 30 (నిజం చెపుతాం):మాద్గుల మండల కేంద్రానికి చెందిన పల్లె వెంకటయ్య గత కొన్ని రోజుల క్రితం మృతి చెందగా తమతో విద్యను అభ్యసించిన బాల్యమిత్రుని కుటుంబాన్ని మంగళవారం పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అనంతరం ఆయన భార్య శైలజకు తోటి స్నేహితులు సమకూర్చిన 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధైర్యపడవద్దని అండగా ఉండి ఆదుకుంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో గడ్డం జంగయ్య,బాలవర్ధన్ తదితరులు ఉన్నారు.




# ప్రమాద బాదితున్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

మాద్గుల సెప్టెంబర్ 30 (నిజం చెపుతాం):ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ లో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాద్గుల కాంగ్రెస్ యువ నాయకుడు ఆర్ఎంపి డాక్టర్ అన్నెపాక విజయ్ ను మాజీ ఎంపీపీ అన్నెపాక జంగయ్య,మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్య గౌడ్,రేవంత్ మిత్ర మండలి అధ్యక్షుడు బాస్కర్,కాంగ్రెస్ నాయకులు సూదిని పద్మనాభ రెడ్డి, సత్యం రెడ్డి, జైపాల్ రెడ్డి,మాద్గుల జంగయ్య పరామర్శించారు.




# ప్రభుత్వమే తనకు, తన స్థలానికి రక్షణ కల్పించాలి



సోమాజిగూడ, సెప్టెంబర్ 30(నిజం చెప్తాం): ప్రభుత్వమే తనకు, తన స్థలానికి రక్షణ కల్పించాలని, తన పేరుపై రిజిస్టర్ ఐన భూమిని అన్యాక్రాంతం చెయ్యడానికి పలువురు ప్రయత్నిస్తూ బెదిరింపులకు దిగుతున్నారని, అధికారులు సైతం వారికి వంతపాడుతుండడం తనను ఆవేదనకు గురి చేస్తుందని, సయ్యద్ మీర్ అనే వ్యక్తి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం రోజు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సయ్యద్ మీర్, న్యాయవాది కిషోర్ కుమార్, బాలాజీ, మొహమ్మద్ అహ్మద్, మారుతి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీర్ మాట్లాడుతూ 1984 లో తాను కుద్రత్ బేగం అనే మహిళ వద్ద రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం హఫీజ్ పేట్ వద్ద సర్వే నెంబర్ 77 నుండి 80 వరకు ఉన్న రెండు ఎకరాల ముప్పై గుంటల స్థలాన్ని కొనుగోలు చేశానని,పంచాయతీ లే అవుట్ లో రిజిస్టర్ చేశానని, 2007 లో ప్రసాద్ అనే వ్యక్తి ఆ స్థలం తనది అంటూ ఆక్రమించాలని చూడగా తాను న్యాయస్థానాన్ని సంప్రదించానని, కోర్టు తనకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందన్నారు.ఆ తరువాత 2010 లో సుబ్రహ్మణ్యం అనే వ్యక్తి ఏకంగా తనపై కేసు వేశాడని, అప్పుడు కూడా కోర్టు తనకే అనుకూలంగా తీర్పు ఇచ్చిందని, హైకోర్టు సైతం తన వద్ద నున్న డాక్యుమెంట్ లను పరీక్షించి రిపోర్ట్ ఇవ్వవలసిందిగా అధికారులను ఆదేశించిందని,ఆ కేసు ఇప్పటి వరకు పెండింగ్ లోనే ఉందన్నారు. కానీ గత పది రోజుల నుండి కొంతమంది తాము ప్రసాద్ కు, ఒక ప్రైవేట్ కంపెనీ కి చెందిన వారమని చెపుతూ సదరు స్థలాన్ని ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారని, ఇదే విషయమై అందరు అధికారులకు ఫిర్యాదు చేసినా వారి నుండి స్పందన కరువైందని తెలిపారు.న్యాయస్థానం సదరు స్థలం విషయంలో స్టేటస్ కొ ఆర్డర్ ఇచ్చిందని తెలిపినా కూడా అధికారులు స్పందించట్లేదని, ప్రభుత్వమే తనకు రక్షణ కల్పించి తన భూమి తనకు దక్కేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# షాద్ నగర్ లోని పలు గ్రామాలలో మరియు,కాలనీలలో అమ్మవారి మండపాల వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాలు

**- పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి**



షాద్ నగర్ సెప్టెంబర్ 30 (నిజం చెపుతాం)బీషాద్ నగర్ లోని నందిగామ,ఇన్మూల్ నార్వ,షాద్ నగర్ పట్టణంలోని నెహ్రూ, రాఘవేంద్ర,గంజి,శ్రీనివాస కాలనిలో అమ్మవారి విగ్రహాల మండపం వద్ద దుర్గాదేవిగా దర్శనమిస్తున్న అమ్మవారికి ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డిని పలు మండపాల నిర్వాహకులు శాలువాలతో సన్మానించి ఘనంగా సత్కరించారు. ప్రత్యేక పూజ కార్యక్రమాల అనంతరం వేద పురోహితులు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డికి తీర్థప్రసాదాలు అందించి అమ్మవారి ఆశీర్వచనం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి రాహు కేతువుల దోషాలు తొలగించే దుర్గాదేవి నవరాత్రుల్లో అతి ముఖ్యమైన అవతారమని, చిరకాల బాధల నుంచి ఉ పశమనం పొందాలన్నా, దారిద్రం తొలగి ఐశ్వర్యాలతో తులతూగాలన్న, ఇహలోక పరలోక సుఖాలను పొందాలన్న దుర్గాష్టమి రోజున దుర్గాదేవి అమ్మవారికి పూజలు నిర్వహిస్తే శు భ ఫలితాలు ఉంటాయని,శక్తికి ప్రతీక అయిన అమ్మవారిని పూజిస్తే తన శక్తితో అందరికీ సుఖ సంతోషాలు ప్రసాదిస్తారని,ఆయురారోగ్యాలు కలగజేస్తుందని ఆకాంక్షించారు.కౌన్సిలర్లు ఈశ్వర్ రాజు, కానుగు అనంతయ్య, మానస యాదగిరి,జపల్లి కౌసల్య శంకర్,పిల్లి శారద శేఖర్ మాజీ కౌన్సిలర్ పాలమాకుల చెన్నయ్య, నాయకులు రేకొండ రవీందర్ రెడ్డి,వేణుగోపాల్,ఎర్ర అంజయ్య రామేశ్వర్ గౌడ్,బిలాల్, చింతలపల్లి రాజేందర్ రెడ్డి, అశోక్,ప్రభాకర్,సతీష్,రాజ రామేశ్వర్ రెడ్డి,ఏదిర శ్రీకాంత్ గౌడ్, యువసత లక్ష్మణ్,శ్రీశైలం(లడ్డు) గౌడ్,చందు,ప్రదీప్,రమేష్,స్వామి,శ్రీనివాస్ గౌడ్, అష్రఫ్,మహమ్మద్ సాదక్, శంకర్, ప్రకాష్, జయంత్ రెడ్డి,ప్రవీణ్,అభిలాష్,సందీప్,%ంజూ% శివ, మురళి యాదవ్,రాజు ముదిరాజ్,శ్రీను,కన్నయ్య, విశ్వేశ్, సాయి,శివకుమార్,రమేష్,చరణ్,సతీష్,కిరణ్ సాయి ప్రసాద్,కుంచం సంతోష్ తదితరులు పాల్గొన్నారు

# మేమేమైనా లంగలమా.. దొంగలమా..?

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య ఆగ్రహం**

షాద్ నగర్ సెప్టెంబర్ 30 (నిజం చెపుతాం)బీమేమేమైనా లంగలమా.. దొంగలమా..? న్యాయం కోసం ఆందోళన చేపడితే గల్లా పట్టి ఈడ్చుకెళ్ళి కొడతారా..? తాము ఎమ్మెల్యే కార్యాలయ అద్దాలు పగలగొట్టలేదు.. కుర్చీలు విరగొట్టలేదు.. మీరు పోలీసులా ..? లేక కాంగ్రెస్ కండువా కప్పుకున్న ఖాకీలా అంటూ షాద్ నగర్ నియోజకవర్గ బిజెపి నాయకులు ప్రశ్నిస్తున్నారు. బిజెపి కార్యకర్త పి ప్రశాంత్ తోపాటు 14 మందిపై షాద్ నగర్ పోలీసులు కేసు నమోదు చేయడాన్ని తప్పుపడుతూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య ఆధ్వర్యంలో మీడియా సమావేశాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బాధితుడు పి ప్రశాంత్, కొందుర్గు బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు చిట్టెం లక్ష్మీకాంత్ రెడ్డి, షాద్ నగర్ పట్టణ అధ్యక్షుడు హరి భూషణ్ పటేల్, చౌదరి గూడ అధ్యక్షులు రాజు, కేశంపేట మండల అధ్యక్షురాలు రోల్లు రాధిక గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ నరసింహ యాదవ్, పసుపుల ప్రశాంత్ తదితరులు మీడియాతో మాట్లాడారు.. అందే బాబయ్య మాట్లాడుతూ.. ఒక ప్రతిపక్ష హోదాలో తాము ప్రభుత్వ ఉదాసీనతను ప్రశ్నించడం తమ హక్కని బాబయ్య అన్నారు. అయితే గతంలో ఇదే బ్రిడ్జి నిర్మాణం కోసం ఆనాడు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న ప్రస్తుత ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆందోళనలు ధర్నాలు చేశారని ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన ఆయన తమ పరిస్థితి అర్థం చేసుకుంటాడని తమ కార్యకర్త పసుపుల ప్రశాంత్ ఇటీవలే వాగు ఉధృతికి కొట్టుకుపోయిన దస్తగిరి లింగం కుటుంబానికి న్యాయం చేసేందుకు శవంతో ఆందోళన చేపట్టాడని గుర్తు చేశారు. నిరసన తెలిపే హక్కు తమకు లేదా అని ప్రశ్నించారు. మృతుడు దస్తగిరి లింగానికి ఒక భార్య ముగ్గురు ఆడపిల్లలు ఉ న్నారని అతను అకస్మాత్తుగా చనిపోవడంతో ఆ కుటుంబం వీధిన పడుతుందని భావించి అతని శవంతో న్యాయం కోసం రాస్తారోకోకు దిగినట్లుగా చెప్పారు



## నిరసన తెలిపితే కేసులా.. ఆందోళన చేస్తే అరెస్టులా..!

అన్యాయం జరిగినప్పుడు న్యాయం కోసం ప్రతిపక్ష హోదాలో ప్రశ్నిస్తున్న బిజెపి పార్టీ నాయకులు నిరసన తెలిపితే కేసులు, ఆందోళన చేస్తే అరెస్టులకు పాల్పడుతున్నారని కొందుర్గు మండల పార్టీ అధ్యక్షుడు చిట్టెం లక్ష్మీకాంత్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు హరి భూషణ్ పటేల్, కేశంపేట అధ్యక్షురాలు రాధిక, చౌదరిగుడ అధ్యక్షుడు రాజు తదితరులు మీడియా ముందు ప్రశ్నించారు. ఎమ్మెల్యే వీళ్ళపల్లి శంకర్ కార్యాలయ అద్దాలను ఎవరు పగలగొట్టలేదని ఇంకెవరు ఫర్నిచర్ ను ధ్వంసం చేయలేదని మరి పోలీసులు ఎందుకు లాఠీ ఛార్జ్ చేశారని ప్రశ్నించారు. అన్యాయం జరిగినప్పుడు బాధితుల పక్షాన నిలబడి న్యాయం కోసం ప్రశ్నించకూడదా అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను మీడియా సమావేశంలో ప్రశ్నించారు. ఈ విలేకరుల సమావేశంలో బిజెపి కార్యకర్తలు మహేందర్, తిరుపతి, ముర్షద్, మురళి, మహేష్, పద్మ కృష్ణయ్య, జంబుల నరసింహ, గొల్ల రాజు మోటా శ్రీను, కురుమయ్య, నరసింహ, తట్టేపల్లి నరసింహ, పాలాది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# హైలైఫ్ బ్రైడ్స్ ఎగ్జిబిషన్-దీపావళి




సోమాజిగూడ, సెప్టెంబర్ 30(నిజం చెప్తాం): హైదరాబాద్ లోని హెచ్ఐసీసీ -నోవోటెల్లో హైలైఫ్ బ్రైడ్స్ ఎగ్జిబిషన్ దీపావళి %ు% వివాహ ప్రత్యేక ప్రదర్శనను 2025 అక్టోబర్ 10, 11, 12 తేదీల్లో హైదరాబాద్లోని హైటెక్ సిటీలోని నోవోటెల్లో హైలైఫ్ బ్రైడ్స్ ఎగ్జిబిషన్ ప్రదర్శిచబడుతుందని తెలిపారు. నటి చాందిని భగవానాని, నటి ప్రియాంక చౌదరి, సెలబ్రిటీలు, ఫ్యాషన్ ప్రియులు హైలైఫ్ బ్రైడ్స్ ఎగ్జిబిషన్ -దీపావళి బ్రైడల్ ఎడిట్ తేదీ ప్రకటన కార్యక్రమంలో పాల్గొని అద్భుతమైన వివాహం %ు% పండుగ ప్రత్యేక సేకరణను ప్రదర్శించారు. హైలైఫ్ బ్రైడ్స్ ఎగ్జిబిషన్ యొక్క గ్రాండ్ డేట్ అనౌన్స్మెంట్ ఈవెంట్లో మోడల్స్ పూనమ్ శైల్, డాకోజు మౌనిక, అఖిల, తేజ, సుమహిత దేపూరి, అన్ను తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామం బతుకమ్మ మరియు దసరా ఉత్సవాలు

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 30 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - మాదాపూర్ లో నీ శిల్పారామం లో నవరాత్రి, బతుకమ్మ మరియు దసరా సెలెబ్రేషన్స్ అండ్ సారీస్ అఫ్ ఇండియా మేళ ను నిర్వహిస్తున్నారు. శిల్పారామం మహిళా సిబ్బంది బతుకమ్మ ను పేర్చి సద్దుల బతుకమ్మ ను నిర్వహించుకున్నారు. శిల్పారామం మరియు సౌత్ సెంట్రల్ జోన్ కల్చరల్ సెంటర్ నాగపూర్ వారి సంయుక్త నిర్వహణలో లోక్ కళా యాత్ర జానపద నృత్యోత్సవం ఎంతగానో అలరించింది. తెలంగాణ కోలాటం, జమ్మూ డోంగ్రి నృత్యం, పంజాబ్ భాంగ్రా నృత్యం, చత్తీస్గర్ద్ గెడి నృత్యం, మహారాష్ట్ర సొంగి ముఖవాటే మాస్క్ డాన్స్ నృత్య లు ఎంతగానో అలరించాయి. డాక్టర్ రమాదేవి గారి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో మామవతు శ్రీ సరస్వతి, అందముగా, హిరణ్మయిమ్ లక్ష్మి, కృష్ణ జనన శబ్దం, అలువేలుమంగా, భో శంభో



అంశాలను నిషిక, ప్రేరణ, శ్రీజ, ధనుష్య, దివ్య, హర్షిని, మానస, సురేఖ, మధులిక, షణ్ముఖ ప్రియా, పల్లవి, శ్లోక మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# పాక్ ఆటగాళ్ల స్లెడ్జింగ్కు సమాధానం ఆసియా కప్ గెలవడమే.-తిలక్ వర్మ

శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 30 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - ఆసియా కప్ గెలవడం దూకుడుగా ఉన్న ప్రత్యర్థి జట్టుకు "ఉత్తమ సమాధానం" అని మిడిల్ ఆర్డర్బ్యాటర్ తిలక్ వర్మ అన్నారు. హైదరాబాద్ శేరిలింగంపల్లి లోని "లెగాల క్రికెట్ అకాడమీ" ని సందర్శించాడు. ఈ సందర్బంగా తిలక్ వర్మ మీడియాతో మాట్లాడుతూ..టైటిల్ పోరులో తన మ్యాచ్ గెలిచే హాఫ్ సెంచరీలో పాకిస్తాన్ ఆటగాళ్ల ఒత్తిడి మరియు మాటలతో రెచ్చగొట్టారని అవన్నీ తట్టుకొని నిలబడ్డాం అని వెల్లడించారు. ప్రారంభంలో కొంత ఒత్తిడి మరియు భయాలు ఉన్నా.. కానీ నేను నా దేశాన్ని అన్నింటికంటే ముందు ఉంచాను.



# తెలంగాణ సాంప్రదాయ సద్దుల బతుకమ్మ సంబరాలు

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నిజం న్యూస్ సెప్టెంబర్ 30 నిజాంసాగర్ మండల కేంద్రంలో నర్సింగ్ రావు పల్లి గ్రామ విలేజ్ లో తెలంగాణ సాంప్రదాయ పద్ధతిలో సద్దుల బతుకమ్మ పండుగ మంగళవారం రోజున బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు మరియు వికలాంగుడు అయినటి సుబ్బురి సాయిలు 30 సంవత్సరాల నుండి 6 అడుగుల బతుకమ్మను గునుక పువ్వుతో తంగేడు పువ్వుతో అలంకరించి గ్రామం విలేజ్ లో అతి పెద్ద బతుకమ్మగా ఘనంగా పేర్చి గ్రామ పెద్దలు వికలాంగుడు అంటి కూడా తెలంగాణ సాంప్రదాయ పద్ధతిగా బతుకమ్మను ఎంతో ప్రేమగా బతుకమ్మ ను పూజించి భక్తిశ్రద్ధలతో ఘనంగా సంబరాలు చేసుకున్నారు మరియు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అజయ్ రెడ్డి ఎస్సీ సెల్ కన్వీనర్ జగన్ వీరు 30 సంవత్సరాల



కొద్దిగా తెలంగాణ సాంప్రదాయ పద్ధతిగా బతుకమ్మను అతని భక్తి శ్రద్ధలకు మెచ్చి శాలువా సన్మానం చేయడం జరిగింది మరియు ఈ కార్యక్రమంలో యువకులు గ్రామ పెద్దలు అక్క చెల్లెలు పాల్గొన్నారు

# 25వ వార్డులో ఘనంగా అన్నదాన కార్యక్రమం

**- అన్నదానమును ప్రారంభించిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి. సంపత్ రెడ్డి మరియు25 వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సులువ నాగలక్ష్మి చంద్ర శేఖర్**



హుజూర్ నగర్ సెప్టెంబర్ 30 నిజం చెపుతాం న్యూస్ సీతారాం నగర్ 25 వార్డులో కనకదుర్గమ్మ సన్నిధానంలో 9వ రోజు సందర్భంగా అమ్మవారు 'కనక దుర్గమ్మ' అవతారంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు, అనంతరం మహా అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి 25వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సులువ నాగ లక్ష్మి చంద్ర శేఖర్ లు అన్నదానం ను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ వరసగా ఐదో సంవత్సరము కూడా సీతారాం నగర్ లో డేర్ అండ్ డైనమిక్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా అమ్మవారి ఉత్సవాలను నిర్వహిస్తు ,మహా అన్నదానం కార్యక్రమంనకు దాదాపు 1500 మందికి పైగా ఏర్పాట్లు చేసినందుకు కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు అదేవిధంగా నిమజ్జన సమయం లో డీజే లు పెట్టి ప్రజలకు అసౌకర్యం కలగకుండా , ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రజలకు



ఇబ్బంది కలగకుండా నిమజ్జనం చేసుకోవాలి వారు కోరారు భక్తులకు అన్న సంతర్పణ కార్యక్రమంనకు దాతలు ఐనటువంటి కోతి సంపత్ రెడ్డి మరియు సులువ నాగ లక్ష్మి చంద్ర శేఖర్ దంపతులను, విగ్రహ దాత గజవెల్లి రాము సీత దంపతులకు శాలువాలతో ఘనంగా సన్మానించారు.మహిళ కమిటీ సభ్యులు అందరూ ఒకే రకం రంగు చీరలు కట్టుకొని వచ్చిన భక్తులకు అన్నదానము వడ్డించడం ప్రత్యేక ఆకర్షణ గా నిలిచిందిఅన్నదాన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నందిగామ శ్రీను, బాల్దారి సందీప్ బచ్చలకూరి కృష్ణ, జక్కుల మల్లయ్య, 7వార్డ్ మాజీ కౌన్సిలర్ వేముల వర లక్ష్మి నాగరాజు, 19వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వల్లపుదాస్ కృష్ణ గౌడ్,ఉత్తమ్ సోషల్ మీడియా ఇన్చార్జ్ దగ్గుపాటి బాబురావు, కాంగ్రెస్ నాయకులు పగిడి నాగేంద్రబాబు కమిటీ సభ్యులు పిల్లి శివశంకర్, గండు సతీష్, చారు గుండ్ల వెంకటేష్, బడేటి లింగరాజు, కన్నె కంటి నవీన్, రావులపాటి సైదులు, దగ్గుపాటి రమేష్, దుంపల గోపి,దుంపల కార్తీక్, బూడిద కిషోర్, చక్రాల గోపి,చక్రాల శ్రీనాథ్, తెల్లబోయిన తరుణ్ మరియు కనకదుర్గమ్మ ఉత్సవ కమిటీ మహిళ కమిటి సభ్యులు సోమనబోయిన లక్ష్మి, మాస బత్తుల నర్సమ్మ, రావులపాటి మౌనిక, రావుల సత్యవతి, చింతల సరస్వతి, పిల్లి భాగ్యమ్మ, బడేటి సునీత తదితరులు పాల్గొన్నారు

# క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామికి పంచామృత అభిషేకం

**హుజూర్నగర్ మండలం సెప్టెంబర్ 30 నిజం చెపుతాం న్యూస్ రూరల్**

హుజూర్నగర్ మండలం హుజూర్నగర్ మండలం హుజూర్నగర్ మండలం శ్రీ ఆదివారహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి దివ్య క్షేత్రంలో ఈరోజు క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకములు 108 తమలపాకులు చే ఆకు పూజ గంధం సింధూరం పానకం వడపప్పు పండ్లు నారికేలము పులిహోర వడమాల ప్రసాదము నివేదనలతో పూలదండ అలంకరణతో స్వామివారికి సాహిత పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి సహకరించిన దాత యరగాని నాగేశ్వరరావు ధర్మపత్ని నాగలక్ష్మి దంపతులు మరియు వేదుల రమేష్ సరస్వతి దంపతులు దుళ్లూరు భాస్కర్ రావు అరుణ దంపతులు. కొండాపురం వాస్తవ్యులు నిర్వహించినారు మరియు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య ధర్మకర్తలు గంధం అంజయ్య తిపిరి శెట్టి హరీష్ కుమార్ వేముల నరసింహారావు కోలా కృష్ణ ప్రసాద్ పెనుబెల్లి హనుమంతరావు మేరగా కవిత మరియు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు ఆలయ అర్చకులు ముడం బై హరీష్ కుమార్



ఆచార్యులు మరియు చిరుమామిళ్ల పుల్లారావు సురభి సైదులు సత్యనారాయణ వెంకన్న బ్రహ్మం సంపత్ సురేష్ కుమార్ వెంకటరెడ్డి మరి అనసూయమ్మ నాగమణి నరసమ్మ లక్ష్మమ్మ కావ్య నవిత అనసూయమ్మ అరుణమ్మ మరియు ఆలయ సిబ్బంది భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమంని విజయవంతం చేసినారు

# నేరేడుచర్ల పట్టణంలో డివైడర్ ను ఢీ కొట్టిన కారు



**- ఒకరు మృతి, ఇద్దరికి తీవ్ర గాయాలు.**

నేరేడుచర్ల, సెప్టెంబర్ 30/నిజం చెపుతాం న్యూస్:మృతుడు నిమ్మ తోట తనుజ్ కుమార్ %హా/శీ% పుల్లయ్య, వయసు: 27 సం.లు, కులము: మాల, వృత్తి ఫోటోగ్రాఫర్ నివాసం ధర్మవరపాడు తండా గ్రామం, జగ్గయ్యపేట మండలం అను అతను గరిడేపల్లి లో ఫోటో ఈవెంట్ గురించి మాట్లాడుట గురించి తేదీ: 29.09.2025 రోజున రాత్రి 11-00 గంటల సమయంలో %స్రూ05ఖీూ%0299 గల కారులో మృతులు మరియు అతని స్నేహితులైన షేక్ నహీం, మాసిబోయిన నరహరి, తోము లోకేష్ లు కలసి గరిడేపల్లి కి వచ్చి అక్కడ ఈవెంట్ గురించి మాట్లాడుకుని,



మంచినీళ్ల గురించి నేరేడుచర్లకు సుమారు తెల్లవారుజామున 3:15 గంటలకు రాగా అప్పుడే షాపు తీస్తున్న ఒక టీ స్టాల్ వద్ద ఆగి లోకేష్ ను కారు నుండి దింపి షాపు తీసిన తరువాత మంచినీళ్లు తీసుకో నేను యూటర్న్ చేసుకొని వస్తానని మృతుడు కారు నడుపుకుంటూ యు టర్న్ గురించి మిర్యాలగూడ వైపు వెళుతూ %నూ% పెట్రోల్ బంకు వద్దకు రాగానే కారుని అతివేయంగా నడపడం వల్ల అదుపుతప్పి కారు డివైడర్ కు టక్కరు ఇచ్చి పల్టీ కొట్టడం జరిగింది. తనుజ్ కుమార్ కి తలకి ఇతర చోట్ల గాయాలు కావటం వలన అక్కడికక్కడే చనిపోగా, కారులో ఉన్న నహీం మరియు నరహరి లకు గాయాలు అయినాయి. వారిని వెంటనే మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు .మృతుని అన్న నిమ్మ తోట తరుణ్ గోపాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినైనది. ఏ. రవీందర్, ఎస్సై %×% అఫ్ పోలీస్, నేరేడుచర్ల వారు సమావేశంలో తెలిపారు.ం

# దాచారం గ్రామంలోఅన్న ప్రసాద వితరణ చేస్తున్న కమిటీ సభ్యులు.

నేరేడుచర్ల,సెప్టెంబర్ 30/నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల మండలం దాసారం గ్రామంలో దేవి నవరాత్రుల మహోత్సవాల సందర్భంగా మంగళవారం అన్న ప్రసాద వితరణ చేశారు, ఈ సందర్భంగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు ఈ కార్యక్రమంలో నవరాత్రుల ఉత్సవకమిటీ సభ్యులు మసూదన్ రెడ్డి లక్ష్మణ్ శ్రీరాములు వెంకటేశ్వర్లు సైదాచారి రవి సతీష్ గోపయ్య వెంకన్న వేణు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు



# యల్లాపురంలో మహా అన్నదానం

పాలకవీడు సెప్టెంబర్ 30 నిజం చెపుతాం న్యూస్ యల్లాపురం గ్రామంలోనీ %దీజ% కాలని లో ఉన్న కనక దుర్గ అమ్మవారి దగ్గర బొమ్మనబోయిన పుల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదానానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీపీ గోపాల్ నాయక్ జడ్పిటిసి మోతిలాల్ నాయక్ మార్కెట్ చైర్మన్ నరసింహారావు బ్లాక్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు శేషి రెడ్డి గ్రామ అధ్యక్షుడు సతీష్ బీసీ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో ఈ మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని అలాంటి అన్నదానానికి పూలుకున్నావ్ పుల్లయ్య అభినందనీయుడని పుల్లేరు ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో గ్రామంలో మనల్ని ప్రజోపకరమైన కార్యక్రమాలు చేపట్టాలని వారు అన్నారు అన్నదానం మరియు విద్యాధనం ఎంతో గొప్పవని గ్రామీణ ప్రాంతాల్లో మత సామరస్యంతో జీవిస్తూ అన్ని సామరస్యంతోకులాల వారిని అన్ని మతాల వారిని సమదృష్టితో ప్రేమించడం గొప్ప విషయం అని తెల్లాపురం గ్రామం పాలకవీడు మండ%శ్రీఖుఅఅనెవ% ఆదర్శమని వారు అన్నారుఇట్టి కార్యక్రమంలో గ్రామ పెద్దలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# శ్రీ విజయ దుర్గ ఆలయంలో ఘనంగా మహా చండీయాగం

నేరేడుచర్ల సెప్టెంబర్ 30 నిజం చెబుతాం న్యూస్ : శ్రీ విజయ దుర్గ ఆలయంలో శ్రీదేవి నవరాత్రుల సందర్భంగా మంగళవారం దుర్గాదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు శ్రీ విజయ దుర్గ ఆలయంలో మహా చండీయాగం ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు దేవాలయ పూజారి ములుగు శ్రీనివాస చర్యలు వేద పండితులు ఘనంగా మహా చండీయాగం, హెూమా%శీ%. వేదమంత్రాలతో పూజా కార్యక్రమం ఘనంగా వేద పండితులను నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొణతం ఆదిరెడ్డి, కమిటీ అధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి నా గండ్ల శ్రీధర్, మహా చండీయాగంలో ప్రత్యేకంగా పాల్గొన్న స్థానిక ఎస్సై రవీంద్ర కుమార్ దంపతులు, చండీయాగం



లో పాల్గొన్న దంపతులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు విజయ దుర్గ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా చండి యాగంలో పాల్గొన్న దంపతులందరికీ తీర్థప్రసాదాలు అందించారు.

# స్థానిక సంస్థల్లో పోటీ చేసే అభ్యర్థులు- డబ్బులు వృధాగా ఖర్చు పెట్టకండి.

**- సిపిఐ ధనుంజయ నాయుడు సూచన.**

నేరేడుచర్ల, సెప్టెంబర్ 30/నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల మండలంలో జరగనున్న స్థానిక ఎంపీటీసీ జడ్పిటిసి సర్పంచి వార్డు మెంబర్లు గా పోటీ చేసే అభ్యర్థులు తొందరపడి డబ్బులు ఖర్చు పెట్టవద్దని సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు సూచించారు.మంగళవారం నాడు ఆయన నేరేడుచర్ల సిపిఐ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగిస్తూ... అసలు ఎన్నికలు జరుగుతాయో వాయిదా పడతాయో తెలియని అయోమయంలో అటు ప్రభుత్వంతో పాటు ఇటు రాజకీయ పార్టీలు మరొక పక్కా ప్రజలు ఉన్నారని, అందువల్ల అనవసరంగా డబ్బులు ఖర్చు పెట్టి కుటుంబాలని ఆగం చేసుకోవద్దని ముఖ్యంగా ఈ దసరాకు దావతుల పేరుతో ఖర్చు చేయడం వల్ల నష్టమే తప్ప లాభం లేదని సదరు ఓటరు అందరి అభ్యర్థుల దగ్గర దావత్ లు స్వీకరిస్తాడని, ఎన్నికల నోటిఫికేషన్ 9వ తేదీన విడుదల చేస్తానికి ప్రధాన కారణం ఎనిమిదవ తేదీన హైకోర్టు తీర్పు ఉన్నందున 8వ తేదీ తీర్పును పట్టి ప్రభుత్వం తొమ్మిదవ తేదీ నోటిఫికేషన్ విడుదల చేస్తుందని అంటే ప్రభుత్వానికే ఎన్నికలు జరుగుతాయి అనే నమ్మకం లేదని, గతంలో మహారాష్ట్ర లో ఎన్నికలు నిర్వహించిన తర్వాత చెల్లుబాటు కాకుండా పోతే ముఖ్యంగా బీసీ ఎస్సీ ఎస్టీ అభ్యర్థుల పరిస్థితి దారుణంగా ఉ ంటుందని 42 శాతం రిజర్వేషన్ ఇవ్వకుండా కేంద్రంలో బిజెపి నాటకం ఆడుతోందని ఎందుకు షెడ్యూల్ 9 లో బీసీ రిజర్వేషన్ బిల్లు చేర్చకుండా జాప్యం చేస్తున్నారో బీసీ జాతికి బిజెపి సమాధానం చెప్పాలని ఈ ఎన్నికలు వాయిదా పడితే అందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని, బీసీలు చైతన్యవంతమై బిజెపిని బొంద పెట్టాలని ఆయన పిలుపునిచ్చారుఆయన వెంట పట్టణ ఏఐవైఎఫ్ అధ్యక్షుడు పరికె భరత్ సజ్జాపురం మాజీ సర్పంచ్ నరసింహ నక్క వెంకట్ ధూపాటి అనిల్ ఎల్లాపురం వెంకట్రావు పాల్గొన్నారు.



# ఖతార్ ప్రధానికి సారీ చెప్పిన నెతన్యాహు

ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు ఖతార్ ప్రధానికి ఫోన్ చేసి క్షమాపణ చెప్పారు. అమెరికా అధ్యక్ష భవనం వైట్ హౌ స్ నుంచే నెతన్యాహు ఈ ఫోన్ కాల్ చేయడం గమనార్హం. ఖతార్ రాజధాని దోహాపై ఇటీవల ఇజ్రాయెల్ సైన్యం జరిపిన వైమానిక దాడిపట్ల నెతన్యాహు విచారం వ్యక్తం చేసినట్లు వైట్ హౌస్ వర్గాలు తెలిపాయి.అసలేం జరిగిందంటే.. గాజా యుద్ధం, హమాస్ తో కాల్పుల విరమణకు సంబంధించి అమెరికా అధ్యక్షుడితో చర్చించేందుకు ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు వాషింగ్టన్ వెళ్లారు. సోమవారం వైట్ హౌస్ లో నెతన్యాహుతో ట్రంప్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా దోహాపై ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడి విషయాన్ని ట్రంప్ ప్రస్తావించారని, ఓవైపు శాంతి చర్చలు జరుపుతుండగా దాడి ఎలా చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారని సమాచారం.

## బీఎస్పీ జిల్లా ఇన్చార్జిగా కొండమీది నర్సింహా రావు




హుజూర్ నగర్ సెప్టెంబర్30 నిజం చెపుతాం న్యూస్ బహుజన సమాజ్ పార్టీ సూర్యాపేట జిల్లా నూతన ఇంచార్జిగా హుజూర్ నగర్ మండలం మాధవరాయని గూడెం గ్రామానికి చెందిన కొండమీది నర్సింహా రావు నియమితులయ్యారు. బహుజన సమాజ్ పార్టీ జాతీయ కోఆర్డినేటర్ అతార్ సింగ్ మాజీ ఎమ్మెల్సీ యూపీ సెంట్రల్ స్టేట్ కోఆర్డినేటర్ సురేష్ ఆదేశాల మేరకు స్టేట్ కోఆర్డినేటర్లు బాలయ్య, దాగిల్ల దయానందరావు, నిషాని రామచందర్, రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రహీం శేఖర్ ఈ నియామకాన్ని వెల్లడించారు. ఈ సందర్భంగా ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంచాల శ్రీకాంత్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బహుజన సమాజ్ పార్టీ మహనీయుల సిద్ధాంతాలని వారి ఆశయాలని ఆచరణాత్మకంగా ముందుకు తీసుకెళ్తూ సూర్యాపేట జిల్లాలో బహుజన సమాజ్ పార్టీని బలోపేతం చేస్తానని బహుజనుల ఆకాంక్ష బహుజన రాజ్యమేనని బహుజన రాజ్యం వచ్చే వరకు గ్రామ గ్రామాన బహుజన సమాజ్ పార్టీ నిర్మాణంతోపాటు అతి కొద్ది కాలంలోనే జరగబోయే స్థానిక ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీ అత్యధికంగా ఎంపీటీసీ, జడ్పిటిసి సర్పంచులను గెలిపించుకోవడానికి కృషి చేస్తానని అదేవిధంగా నాయి ఎన్నికకు సహకరించిన నాయకులందరికీ మరియు నా శ్రేయోభిలాషులకి ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అన్నారు

## శ్రీ విజయదుర్గ అంబేద్కర్ కాలనీ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం



హుజూర్ నగర్ సెప్టెంబర్ 30 నిజం చెపుతాం న్యూస్ హుజుర్ నగర్ అంబేద్కర్ కాలనీలో ఈరోజు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గమ్మ నవరాత్రుల్లో భాగంగా మహా అన్నదానం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి రెండు వేల మంది అన్నదానం ఏర్పాటు చేయగా.. మాజీ గ్రంథాలయం చైర్మన్ అల్లం ప్రభాకర్ రెడ్డి గారు పాల్గొని ప్రారంభించగా స్థానిక తాజా మాజీ కౌన్సిలర్ రాజా నాయక్,రవి నాయక్, సైదులు నాయక్, పర్యవేక్షణ ల లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జక్కుల వెంకయ్య జక్కుల మల్లయ్య బెల్లంకొండ శ్రీనివాస్,కంకణాల పుల్లయ్య అయిల వెంకన్న చకిలం ఉమా బట్టు సోమయ్య బంటు సైదులు మరియు బండి నాగేశ్వరరావు కమిటీ సభ్యులు పాల్గొని విజయవంతం చేశారుఇ

## ఘనంగా సద్దల బతుకమ్మ సంబరాలు.

**- అమెరికాలో తెలంగాణ మహిళల ఆధ్వర్యంలో.**



నేరేడుచర్ల, సెప్టెంబర్ 30 / నిజం చెపు తాం న్యూస్: :అమెరికా కాలిఫోర్నియాలో "ని సా న్ ఫ్రాన్సిస్కోలో" మంగళవారం తెలంగాణ తెలుగు మహిళలు ఘనంగా సద్దల బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు తెలుగు మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి బతుకమ్మ ఆటపాటలతో నృత్యాలతో, బతుకమ్మ పండుగ సందర్భంగా తెలంగాణ పాటలు పాడి బతకమ్మకు గౌరవ పూజ నిర్వహించారు ఈ కార్యక్రమంలో అమెరికాలో ఉన్న తెలంగాణ మహిళలు మాదాడి సాహితి, ఆలూరి స్రవంతి, కొప్పోలు సరిత, అలుగుబెల్లి నిహారిక, నేరేడు గొమ్మ నీరజ, మలిగిరెడ్డి మనోజ్ఞ, ఎర్రం మాధవి, దొంతి రెడ్డి కవిత, పుట్ట ప్రతిమ మరికొంతమంది మహిళలు ఆటపాటలతో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు ఆనందోత్సవాలతో బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నారు.



## భారీ వర్షాలకు కొట్టుకుపోయిన లో-లెవల్ బ్రిడ్జి రాకపోకలు నిలిపివేత..!



భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్30:(నిజం చెపుతాం) (మహేష్)హైదరాబాద్ లో కురిసిన భారీ వర్షాలకు జూలూరు-రుద్రవెల్లిగ్రామం వద్ద ఉన్న లో-లెవల్ వంతెన పూర్తిగా ధ్వంసమైంది. వంతెన పైభాగం తీవ్రంగా దెబ్బతిని, పలుచోట్ల సిమెంట్, కాంక్రీట్ రోడ్డు కోతకు గురై పెచ్చులు ఊడిపోయాయి. ఈ బ్రిడ్జి ధ్వంసం కావడంతో జూలూరు మరియు రుద్రవెల్లి గ్రామాల మధ్య వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.ముఖ్యంగా మూసి నది ఉప్పొంగడం వల్ల లో-లెవల్ వంతెనల మీదుగా నీరు ప్రవహించడంతో ఈ పరిస్థితి తలెత్తింది. ధ్వంసమైన వంతెన వలన జూలూరుతో పాటు ఇతర అనుబంధ గ్రామాలకు చెందిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రమాద తీవ్రత దృష్ట్యా, అధికారులు వెంటనే అప్రమత్తమై రాకపోకలను నిలిపివేశారు.అలాగే వెంటనే వంతెన మరమ్మత్తు పనులు చేపట్టాలని స్థానిక ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు..

# ప్రజా సంక్షేమం మా ధ్యేయం

**- స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలి**
**- గులాబీ జెండా ఎగరేయాలి**
**- మోసకారి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలి**
**- ఐకమత్యమే మహా బలం కలిసికట్టుగా పనిచేస్తే విజయం తధ్యం-**
**- కెసిఆర్ సంక్షేమ పథకాలను, రేవంత్ అమలుగాని హామీలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి**
**- అసమర్ధ కాంగ్రెస్ పాలనలో సబ్బండ వర్గాలకు అన్యాయం**
**- కాంగ్రెస్ పాలన పట్ల ప్రజలు విసుగు చెందారు**
**ఆరు గ్యారంటీల మోసాన్ని, 420హామీలను ప్రజలకు వివరించాలి**
**- బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటుకు స్థానిక ఎన్నికలే పునాదులు**
**- ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటా అధైర్యపడకండి**
**- కాంగ్రెస్ పార్టీకి స్థానిక ఎన్నికల్లో డిపాజిట్లు కూడా రావు**



**- బిఆర్ఎస్ కోదాడ మండల ఎన్నికల సన్నాహక సమావేశంలో మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్**

కోదాడ, సెప్టెంబర్ 30 ( నిజం చెపుతాం )బిఆర్ఎస్ కోదాడ మండల పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశంలో ముఖ్య అతిధిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని అన్నారు. ఆరు గ్యారంటీలతో, 420 హామీలతో ప్రజలను నట్టేట ముంచింది ఈ కాంగ్రెస్.అమలు కాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను, మహిళలను, నిరుద్యోగులను, సబ్బండ వర్గాలను మోసం చేసింది.స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఐకమత్యంగా పని చేసి ఏకాభిప్రాయంతో ఆభర్థులను ఎన్నుకోవాలని అన్నారు. ప్రజలకు రేవంత్ చేస్తున్న మోసలను అమలుగాని హామీలను ఇచ్చి మోసగించిన విధానాన్ని అర్థమయ్యేలా వివరించాలని అన్నారు. అధికారం సాధించాలని గ్రామాల్లో కులమతాల మధ్య చిచ్చు పెడుతూ అభ్యర్థులను భయపెడుతూ బెదిరింపులకు పాల్పడుతున్నారని వారి బెదిరింపులకు భయపడొద్దని అండగా ఉంటానని ఎంతకైనా వెనుకాడభోమని పార్టీ శ్రేణులు ధైర్యంగా ముందడుగు వేయాలని ప్రజలు అన్నీ గమనిస్తున్నారు ప్రజలు కెసిఆర్ పాలనను కోరుకుంటున్నారని రాభోయే రోజుల్లో కెసిఆర్ పాలన రావాలంటే స్థానిక ఎన్నికలే అందుకు పునాదులు వేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకంగా ఉన్నారని ఎన్నికలు ఏవైనా బిఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చింతా కవిత రాదారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి శెట్టి సురేష్ నాయుడు, మాజీ సర్పంచులు గడుపూడి శ్రీకాంత్, దొంగల లక్ష్మి నారాయణ, పొట్టా విజయ్ కిరణ్,మాజీ పిఏసిస్ చైర్మన్ ముత్తవరపు రమేష్,మాజీ ఎంపీటీసీ గంటా శ్రీనివాస్,మండల నాయకులు దొంతగానిఅప్పారావు,బాలేబోయిన వేలాద్రి,అన్నెం వెంకట్ రెడ్డి,జిల్లా బోసుబాబు, ఉదయ్, కుక్కడపు ఖాజా, కంబాల జగ్గయ్య,గాదె వీరారెడ్డి,కాకుమాను కోటిరెడ్డి,గ్రామశాఖల అధ్యక్షులు గుగులోతు చంద్యా, ముడియాల వెంకట్ రెడ్డి,బాలేబోయిన పాపారావు, మద్దాల అప్పారావు, దాసరి వీరబాబు, షేక్ అబ్దుల్ నభీ, దారావత్ వీరు,బట్టు కోటేశ్వరరావు, పోట్ల సతీష్, బాధవత్ బాబు రావు, మండల నాయకులు కార్యకర్తలు మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీటీసీ,జడ్పీటిసి,సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలి,

**- రాజకీయ పార్టీ నాయకులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన :: జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,**

మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్, సెప్టెంబర్, 30 (నిజ%శీ% న్యూస్)జిల్లాలో జరగబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి, గ్రామపంచాయతీ సర్పంచ్, ఎన్నికల నిర్వహణకు జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీలు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎన్నికల (నియమావళి) పాటించి, సహకరించాలని సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు, మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో రాజకీయ పార్టీ ప్రతినిధులు, ఎన్నికల విభాగం సంబంధిత సిబ్బందితో కలిసి ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే ఎన్నికలలో ప్రతి ఒక్కరూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, (ఎన్నికల నియమావళి) నీ పాటిస్తూ ఎన్నికలు సజావుగా నిర్వహణకు సహకరించాలన్నారు, ఎన్నికల నిబంధనలకు సంబంధించి తీసుకోవలసిన చర్యలు, నామినేషన్ల ప్రక్రియ, స్క్రూటినీ, ఖర్చుల వివరాలు, ఎన్నికలు నిబంధనలు తదితర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మాస్టర్ ట్రేనర్స్ ప్రవీణ్ తెలిపారు,మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ సిపిఓ అశోక్, బ్యాలెట్ బాక్స్ మేనేజ్మెంట్ డిపిఓ హరిప్రసాద్, ట్రాన్స్పోర్ట్ మేనేజ్మెంట్ ఆర్టీవో జైపాల్ రెడ్డి, ట్రైనింగ్ మేనేజ్మెంట్ డిఇఓ దక్షిణామూర్తి, మెటీరియల్ మేనేజ్మెంట్ అదనపు కలెక్టర్ రెవిన్యూ అనిల్ కుమార్, ఎక్స్పెండిచర్ వెంకటేశ్వర్లు, అబ్జర్వర్ మేనేజ్మెంట్ డీఎం సివిల్ సప్లై కృష్ణవేణి, బ్యాలెట్ పేపర్ డిఆర్డిఓ మధుసూదన రాజు, మీడియా కమ్యూనికేషన్ మేనేజ్మెంట్ డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, హెల్ప్లైన్ గ్రీవెన్స్ పుల్లారావు, నివేదికలు సమర్పణ జెడ్పి సీఈవో పురుషోత్తం, ఎంసిఓసి, ఎక్స్పెండిచర్ అకౌంట్స్, మానిటరింగ్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, హౌసింగ్ పీడీ హనుమ, నియమించడం జరిగింది,మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రతి మండలానికి ముగ్గురు చొప్పున అధికారులు నియమించడం జరిగింది, ఫ్లయింగ్ స్క్వాడ్స్, ఎస్ ఎస్ టి,వీడియో వింగ్, తదితర ఎన్నికల నిర్వహణ కమిటీలకు ప్రత్యేక అధికారులను నియమించి ఎన్నికల కమిషన్ సూచించిన ప్రకారం జిల్లాలో ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు,ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సురేష్ నాయుడు, బిఆర్ఎస్ పార్టీ మార్నేని వెంకన్న, బిజేపీ కె.శ్యామ్ సుందర్, మలోత్ బాబు, టిడిపి పి.బి.రామారావు, సిపిఐ టి.సందీప్, జడ్పీ సీఈవో పురుషోత్తం, డిపిఓ హరిప్రసాద్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, పర్యవేక్షలు రాఘవ రెడ్డి, మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.



# ముక్కా-చుక్కా లేని దసరా..!

భూదాన్ పోచంపల్లి,సెప్టెంబర్30:నిజం చెపుతాం (మహేష్):-ఈ సంవత్సరం అక్టోబర్ 2వ తేదీన జాతీయ పండుగ గాంధీ జయంతి మరియు హిందువుల ముఖ్య పండుగ అయిన దసరా (విజయదశమి) ఒకే రోజు రావడంతో మాంసం (మటన్, చికెన్) మరియు మద్యం ప్రియులకు నిరాశ తప్పడం లేదు. అహింసను పాటించే మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా మాంసం దుకాణాలు మరియు కబేళాలు, అలాగే మద్యం దుకాణాలను మూసివేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు.ప్రతి సంవత్సరం అక్టోబర్ 2న మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా జీవహింస, మద్యపానం నిషేధిస్తూ డ్రై డే పాటించడం ఆనవాయతీ. యాదాద్రి భువనగిరి జిల్లాలోని భూదాన్ పోచంపల్లి మండలాలతో పాటు ఇతర ప్రాంతాల్లో కూడా ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయి. అక్టోబర్ 2న చికెన్, మటన్ దుకాణాల నిర్వాహకులు సహకరించాలని పోచంపల్లి మున్సిపల్ కార్యాలయం విజ్ఞప్తి చేసింది.నిబంధనలు ఉల్లంఘించి మాంసం విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. దసరా పండుగ రోజున మాంసాహారం (ముక్క), మద్యం (చుక్క) తీసుకోవడం చాలా మందికి సంప్రదాయంగా ఉన్నప్పటికీ, ఈసారి గాంధీ జయంతి కారణంగా ఆ అవకాశం లేకుండా పోయింది.అక్రమవిక్రయాలపై నిఘా గాంధీ జయంతి రోజున మద్యం, మాంసం నిషేధం కారణంగా అక్రమ విక్రయాలు జరిగే అవకాశం ఉన్నందున, అధికారులు నిఘాను పెంచనున్నారు.దసరా పండుగ ఉత్సాహంలో మాంసాహారాన్ని, మద్యాన్ని తీసుకోవాలనుకునేవారు, ఆంక్షల దృష్ట్యా ఒక రోజు ముందుగానే కొనుగోలు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు..



## వివేకానంద యువ కేంద్ర శ్రీ దుర్గా మాతను దర్శించుకున్న చలమల్ల కృష్ణారెడ్డి

సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్30,(నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం వివేకానంద యువకేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చెలమల్ల కృష్ణారెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు.అనంతరం చెందా రూపంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చలమల్ల కృష్ణ రెడ్డి 20,116/- ఇరవై వేల నూట పదహారు రూపాయలు వివేకానంద ఉత్సవ కమిటీ అధ్యక్షులు నర్రా ప్రశాంత్ రెడ్డి,కి అందజేశారు.ఈ కార్యక్రమంలో రాసమల్ల యాదయ్య,చిలువేరు నరసింహ్మ,మైలారం రాములు, మినుగు గోపాలు,చిలుకూరి శ్రీనివాస్,మల్లేష్,అరవింద్ రెడ్డి, సంజీవ రెడ్డి,తదితరు,భక్తులు,పాల్గొన్నారు



# సీనియర్ సిటిజన్స్ సమస్యల పరిష్కారానికి కృషి



**- ఎమ్మెల్యే నానాజీ**

కాకినాడ, సెప్టెంబర్ 30 (నిజం ప్రతినిధి):పెద్దలను గౌరవించడం, ఆప్యాయంగా ఆదరించడం మన సంస్కృతిలో భాగమని వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సానుకూలంగా పరిష్కరించడానికి కృషి చేస్తానని కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీ హామీనిచ్చారు. స్థానిక గుడారిగుంట ఎమ్మెల్యే కార్యాలయంలో కాకినాడ జిల్లా సీనియర్ సిటిజన్స్ సంఘ ప్రతినిధులు ఎమ్మెల్యే నానాజీకి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ ఆనందంగా ,ఆరోగ్యంగా, సంతోషంగా ఉన్నప్పుడే స్వర్ణాంధ్ర సాకారం అవుతుందని నానాజీ తెలిపారు. అక్టోబర్ 1న ప్రపంచ వృద్ధుల దినోత్సవ సందర్భంగా రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీ లయన్స్ క్లబ్ హాలు లో జరుగనున్న సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని ఎమ్మెల్యే నానాజీని సంఘ అధ్యక్షులు బుద్ధరాజు సత్యనారాయణ రాజు, ప్రధాన కార్యదర్శి అడబాల రత్నప్రసాద్ కోరారు.

# అక్టోబర్ 1వ తారీఖున అంతర్జాతీయ కాఫీ దినోత్సవం

**- కాఫీ పంట సాగు చరిత్ర వివరించిన అభ్యుదయ కాఫీ రైతు శ్రీమతి రామలక్ష్మి గడుతూరి**

నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా సెప్టెంబర్ 30,,అక్టోబర్ 1వ తారీఖున అంతర్జాతీయ కాఫీ దినోత్సవం సందర్భంగా కాఫీ చరిత్ర మరియు భారతదేశంలో కాఫీ పంట సాగు ఎలా మొదలైంది అనే విషయాలు క్లుప్తంగా పత్రికలకు వివరించారు. అభ్యుదయ కాఫీ రైతు శ్రీమతి రామలక్ష్మి గడుతూరి పత్రికలతో మాట్లాడుతూ కాఫీ మొక్కలు మొదటగా ఇథియోపియా దేశం (కేఫా లేదా కఫ్ఫా ప్రాంతం)లో కనిపించాయి. అక్కడి నుంచి 15వ శతాబ్దంలో కాఫీని యెమెన్ (అరేబియా)కి తీసుకువెళ్లడంతో కాఫీ సాగు ప్రారంభమైంది. కాఫీ చరిత్రలో ప్రాచీన గాథ ప్రకారం, కల్డి అనే గొర్రెల కాపరి తన గొర్రెలు ఒక ప్రత్యేక చెట్టు ఫలాలను తిని ఉత్తేజం పొందడాన్ని గమనించి, దానిని కాఫీగా గుర్తించి అందరికీ పరిచయం చేశాడు.అనతికాలంలో కాఫీ అరబ్ దేశ సముదాయాల్లో ప్రచారమై, తర్వాత ఇతర రాజ్యాలలో ప్రాచుర్యం పొందింది. 16వ, 17వ శతాబ్దాల్లో యూరోప్ మరియు తరువాత అమెరికాలో వాణిజ్యపరంగా పెంచడం మొదలైంది.భారతదేశంలో కాఫీ 17వ శతాబ్దంలో పరిచయమైంది. ప్రముఖ సూఫీ గురువు బాబా బుడాన్ యెమెన్ తీర్థయాత్ర నుండి రహస్యంగా ఏడు కాఫీ గింజలను తీసుకువెళ్లి, కర్ణాటకలో చిక్కమగళూరు చుట్టుపక్కల వాటిని నాటారు. ఆ కొండలను ఆయన పేరు మీద 'బాబా బుడాన్ హిల్స్' అని పిలుస్తారు. ఇక్కడి నుంచి కాఫీ భారతదేశానికి వచ్చి బ్రిటీష్ పాలన కాలంలో వాణిజ్యపరంగా పెంచడం మొదలైంది.ఇప్పుడు భారతదేశంలో అరబికా, రోబస్టా లాంటి వివిధ రకాల కాఫీ సాగుతోంది. కాఫీ ఉత్పత్తిలో భారతదేశం ప్రపంచంలో 6వ స్థానంలో ఉంది.ఆంధ్రప్రదేశ్‌లో కాఫీ సాగు 1898లో పాములేరు, పుల్లంగి, మారేడుమిల్లి గ్రామాలలో మొదలైంది. 1920లో చింతపల్లి, గూడెం కొత్త వీధి, అరకు, అనంతగిరి ప్రాంతాలకు విస్తరించబడింది. అల్లూరి సీతారామరాజు జిల్లాలో సుమారు 2.5 లక్షల ఎకరాల్లో గిరిజన రైతులు సేంద్రియ పద్ధతుల్లో కాఫీ సాగుతున్నారు. ఆ కాఫీకి అంతర్జాతీయ మార్కెట్లో మంచి డిమాండ్ ఉంది.అరకు కాఫీ 2023లో "ఒక్క జిల్లా – ఒక ఉత్పత్తి" (ఓడిఓపి) అవార్డును కూడా గెలుచుకుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అల్లూరి సీతారామరాజు జిల్లాలో





రూ.1,050 కోట్లు పెట్టుబడిగా రాబోయే సంవత్సరాల్లో లక్ష ఎకరాల్లో కాఫీ సాగు లక్ష్యంగా పెట్టుకుంది. ఇది సాకారమైతే గిరిజనులు ఆర్థికంగా అభివృద్ధి చెందే అవకాశం లభిస్తుంది వారి జీవితాలలో గొప్ప మార్పులు వస్తాయని అన్నారు. ఈ సందర్భంగా, శ్రీమతి రామలక్ష్మి గడుతూరి గిరిజన కాఫీ రైతులకు అంతర్జాతీయ కాఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు

# బొప్పన చెరువు కట్ట మైసమ్మ ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలు,



**- సరస్వతీ దేవి అవతారంలో దర్శనమిచ్చిన బొప్పన చెరువు కట్ట మైసమ్మ**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ సెప్టెంబర్ 30 (నిజం చెపుతాం)ఉప్పల్ హెచ్ ఝం డీఏ లేఅవుట్ లోని బగాయత్ నందు స్వయంభుగా వెలసిన బొప్పన చెరువు కట్ట మైసమ్మ ఆలయంలో ఇంచార్జ్ షామీర్పేట రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ దసరా సందర్భంగా ఏర్పాటు చేసిన దేవి శరన్నవరాత్రులు ఘనంగా జరుగుతున్నాయి ఆదివారం 9వ రోజు సందర్భంగా అమ్మవారు భక్తులకు దుర్గాదేవి అవతారంలో దర్శనమిచ్చరు అమ్మవారి పూజ అనంతరం మహిళా భక్తులు ఘనంగా లలిత పారాయణం కుంకుమార్చనలు చేశారు 2.3 గ్రామ్స్ బంగారు బొట్టు బిళ్ళని అమ్మవారికి భక్తుడు జట్ట కిషోర్ నిరంజన్ చారి ఆలయ ఇంచార్జ్ రాకేష్ రెడ్డికి అందజేయడం జరిగింది భక్తులకు ఆలయ పూజారి శిర్వ సుమన్ శర్మ ఆశీర్వాదాలు తీర్థ ప్రసాదాలు అందజేశారు సూర్య కలిసి ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు ఆలయ కమిటీ కంచమీది శివయ్య కమ్మ లక్ష్మణ్ శామీర్పేట వినోద్ రెడ్డి పొట్లూరు ఉ పేందర్ బొమ్మల సుధాకర్ మరిపెడగ రమాకాంత్ రెడ్డి ఈగ సంతోష్ పూజల ప్రభాకర్ రెడ్డి గారి సంజీవరెడ్డి చింతల నరసింహారెడ్డి ఏలూరు నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# నూతన ఉపాధ్యాయులు శివ, సత్యదేవ్‌లను సత్కరించిన కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో..సెప్టెంబర్ 30..నిజం చెపుతాం న్యూస్...రామచంద్రపురం మండలం ఓదూరులో లో బిక్కవోలు మండలం మెళ్ళూరుకి చెందిన డీఎస్సీ ర్యాంకర్లను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్,రామచంద్రపురం మార్కెట్ కమిటీ డైరెక్టర్ నారపురెడ్డి బలరాం ఆధ్వర్యంలో మంగళవారం ఆత్మీయంగా సత్కరించారు. బిక్కవోలు మండలం మెళ్ళూరు గ్రామానికి చెందిన చల్లా శివ అమ్మిరాజు ఓపెన్ క్యాటగిరి ఫిజికల్ సైన్స్ విభాగంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మూడవ ర్యాంకు సాధించారు. అదేవిధంగా మెళ్ళూరు గ్రామానికి చెందిన ఆచంట వీర వెంకట సత్యనారాయణ బయాలజికల్ సైన్స్ విభాగంలో ఈడబ్ల్యూఎస్ కేటగిరీలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఐదవ ర్యాంకు సాధించారు. ఇరువురు డీఎస్సీ ర్యాంకర్లను ఓదూరులో జరుగుతున్న దసరా ఉత్సవాలలో కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ.... ఇచ్చిన హామీ ప్రకారం సీఎం చంద్రబాబు తన తొలి సంతకం డీఎస్సీ ఫైల్ పై పెట్టారని గుర్తు చేశారు.మెగా డీఎస్సీ ద్వారా నిరుద్యోగ యువత కలలు సాకారం అయ్యాయని పేర్కొన్నారు. యువతకు ఉపాధి



అవకాశాలు మెరుగ్గా కలుగు చేయడమే కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ నారపరెడ్డి బలరాం పాల్గొన్నారు.

# చిన్న గంగవరం కి శాశ్వత బ్రిడ్జి నిర్మించాలని గ్రామస్తులు ఆవేదన

**- ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించాలి**

నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా సెప్టెంబర్ 30.అల్లూరి సీతారామరాజు జిల్లా, జీకే విధి మండలం, దారకొండ పంచాయతీ, చిన్న గంగవరం గ్రామం గతంలో భారీ తుఫాను వలన బ్రిడ్జి కొట్టుకు పోయిన విషయం అందరికీ తెలిసిందే. ఆయా గ్రామస్తులు తత్కాలికంగా చేసినటువంటి కల్వర్టు వర్షం కారణంగా కొట్టుకుపోయింది అది



కొట్టుకుపోయిన తర్వాత మరల గ్రామస్తులందరూ స్వచ్ఛందంగా కర్రలతో నడక ద్విచక్ర వాహనం నడపడానికైనా అవకాశం ఉ ంటది అని కర్రాలతో కల్వర్టు చేయడం జరిగింది. అది కూడా మూడురోజుల వర్షం కారణంగా,, కొట్టుకుపోయింది మరల అది గ్రామస్తులందరూ కలిసి మరల తయారు చేయడం జరిగింది. అది కూడా ఈరోజు రాత్రి వర్షంకారణంగా పూర్తిగా తాత్కాలికంగా చేసినటువంటి కల్వర్టునుకూడా పూర్తిగా కొట్టుకుపోయింది. ఇలా ఎన్నిసార్లు కొట్టుకుపోయిన మరల మరలా చుట్టుపక్కల గ్రామ ప్రజలు కలిసి స్వచ్ఛందంగా కల్వర్టును నిర్మాణం చేస్తా ఉంటే వర్షం కారణంగా మల్లా కొట్టుకుపోవడం ఇలా ఎన్ని సార్లు బాగు చేసిన ఈ తాత్కాలికంగా ఉన్న కల్వర్టు కొట్టుకుపోతుంది తాత్కాలికంగా కాకుండా మాకు శాశ్వతంగా ఉండేలాగా బ్రిడ్జిని నిర్మాణం చేసి పెడతారని ప్రభుత్వం వారికి డిమాండ్ చేస్తా ఉన్నాం. ఎన్నిసార్లు. పేపర్ స్టేట్మెంట్స్ ఇచ్చిన అధికారులు స్పందించటం లేదు. ఇప్పుడు ద్విచక్ర వాహనం కాదు కదా కనీసం నడకతో కూడా అటు వైపు రాకపోకలు చాలా ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొంటున్నారు ప్రభుత్వ అధికారులు గానీ ప్రజా ప్రతినిధులు గాని స్పందించి శాశ్వత బ్రిడ్జి నిర్మాణానికి సొరవ చూపాలని ఆయా గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు

# క్వెట్టాలో భారీ పేలుడు: 10 మంది దుర్మరణం


ఇస్లామాబాద్: పాకిస్తాన్‌లోని బలూచిస్తాన్ ప్రావిన్స్‌లోని క్వెట్టాలో జరిగిన పేలుడు ప్రమాదంలో 10 మంది మరణించగా, 32 మంది తీవ్రంగా గాయపడ్డారు. మంగళవారం మధ్యాహ్నం క్వెట్టాలోని జార్ఘున్ రోడ్‌లోని ఎఫ్సీ() ప్రధాన కార్యాలయం ముందు బాంబు పేలింది.ఈ పేలుడు శబ్దాలు మోడల్ టౌన్, పరిసర ప్రాంతాలలో వినిపించడంతో స్థానికులు భయాందోళనలతో పరుగుపెట్టారు. సమాచారం అందుకున్న రెస్క్యూ బృందాలు, పోలీసు సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు ప్రారంభించారు. ఈ ఘటనలో ఇళు ్య, భవనాల కిటికీలు పగిలిపోయాయి. రద్దీగా ఉండే రోడ్డుపై శక్తివంతమైన పేలుడు సంభవించిన సీసీటీవీ ఫుటేజ్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది క్వెట్టాలోని సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (%యూ%) స్పెషల్ ఆపరేషన్స్ ముహమ్మద్ బలోచ్‌ను మాట్లాడుతూ.. పేలుడు పదార్థాలు నిండిన వాహనం మోడల్ టౌన్ నుండి ఎఫ్సీ ప్రధాన కార్యాలయానికి సమీపంలోని హాలి రోడ్ వైపు మలుపు తీసుకోవడంతో పేలుడు సంభవించినట్లు అనుమానం వ్యక్తం చేశారు. ఈ దాడిలో 10 మంది మరణించారని బలూచిస్తాన్ ఆరోగ్య మంత్రి బఖ్త్ ముహమ్మద్ కాకర్ తెలిపారు. వీరిలో ఐదుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఐదుగురు చికిత్స పొందుతూ మరణించారని ఆయన తెలిపారు. ఈ పేలుడు దాడిలో ముప్పై రెండు మంది గాయపడిన వారిని సివిల్ హాస్పిటల్, ట్రామా సెంటర్‌కు తరలించి చికిత్స అందిస్తున్నట్లు ఆరోగ్య మంత్రి పేర్కొన్నారు.

# నేరస్థుడి బర్త్ డే పార్టీలో యూపీ పోలీసుల చిందులు..


ఉత్తరప్రదేశ్ లోని ఘజియాబాద్ లో పేరుమోసిన నేరస్థుడు తన జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నాడు. మిత్రులను పిలిచి బార్ లో పార్టీ ఇచ్చాడు. పనిలోపనిగా స్థానిక పోలీసులనూ పార్టీకి ఆహ్వానించాడు. ఈ ఆహ్వానం అందుకుని నలుగురు పోలీసులు పార్టీకి హాజరయ్యారు. మద్యం తాగుతూ, బార్ గర్ల్ తో డ్యాన్స్ చేస్తూ కెమెరా కంటికి చిక్కారు. ఈ వీడియో కాస్తా సోషల్ మీడియాలో వైరల్ గా మారడంతో మండిపడ్డ ఉన్నతాధికారులు ఆ నలుగురినీ సస్పెండ్ చేశారు. ఘజియాబాద్ లోని షాహిబాబాద్ బార్డర్ ఔట్ పోస్ట్ ఇన్ ఛార్జ్ సహా నలుగురు పోలీసులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు. సోమవారం రాత్రి వారంతా స్థానిక నేరస్థుడు ఇర్షాద్ మాలిక్ పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న వీడియో వెలుగులోకి రావడంతో వారిని సస్పెండ్ చేశారు. ఈ వీడియోలో వారు నలుగురూ ఫుల్ జోష్ లో కనిపించడం విశేషం. చేతిలో బీర్ బాటిల్ తో మ్యూజిక్ కు అనుగుణంగా చిందులు వేయడం వీడియోలో స్పష్టంగా కనిపిస్తోంది. దీనిపై స్థానిక డీసీపీ నిమిష్ పటేల్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నేరస్థుడు ఇచ్చిన పార్టీకి వెళ్లడమేంటని మండిపడుతూ ఆ నలుగురినీ సస్పెండ్ చేశారు.

# పీఓకేలో భగ్గుమన్న హింస.. పోలీసుల కాల్పుల్లో ముగ్గురి మృతి

పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)లో నిరసనలు హింసాత్మకంగా మారాయి. హక్కుల సాధన కోసం చేపట్టిన ఆందోళనలు ఉ ద్రిక్తతలకు దారితీయడంతో, పోలీసులు జరిపిన కాల్పుల్లో ముగ్గురు పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో పదుల సంఖ్యలో ప్రజలు గాయపడ్డారు. స్థానిక మీడియా కథనాల ప్రకారం, పోలీసుల చర్యల వల్ల ముస్తాక్ అహ్మద్, నదీమ్ అబ్బాసి సహా పలువురు తీవ్రంగా గాయపడ్డారు. జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ చేసిన డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోకపోవడమే ఈ హింసకు కారణమని నిరసనకారులు ఆరోపిస్తున్నారు. తమ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమవ్వడంతో ప్రజల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది.ఈ పరిణామాలపై యాక్షన్ కమిటీ అధ్యక్షుడు షౌకత్ నవాజ్ మీర్ ముజఫరాబాద్‌లో మాట్లాడుతూ తీవ్ర ఆరోపణలు చేశారు. "ప్రభుత్వ యంత్రాంగమే తమ ప్రజలపై దాడికి దిగింది. ప్రజలను చంపేందుకు ప్రభుత్వ పెద్దలు, అధికారులు కుట్ర పన్నారు" అని ఆయన విమర్శించారు. మీడియా కూడా తప్పుడు ప్రచారానికి పాల్పడుతోందని ఆయన మండిపడ్డారు.మరోవైపు, మిర్‌పూర్, కోట్లి, ముజఫరాబాద్ నగరాల్లో వేలాదిగా ప్రజలు రోడ్లపైకి వచ్చి భారీ ర్యాలీలు నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు. అన్వర్ ప్రభుత్వ పాలన అసమర్థంగా ఉందని, ప్రజలను అణచివేస్తోందని పలు స్థానిక సంఘాలు ఆన్‌లైన్‌లో విమర్శలు గుప్పిస్తున్నాయి.



# థామ్మాలాంటి సినిమాలు బాధ్యతగా ఉంటేనే సాధ్యం



ఆయుష్మాన్ ఖురానా, రష్మిక మందన్నా నాయకానాయికలుగా తెరకెక్కిన చిత్రం 'థామ్మా'. హారర్ కామెడీగా రూపొందిన ఈ సినిమాలో పరేశ్ రావల్, నవాజుద్దీన్ సిద్ధిఖీ కీలక పాత్రలు పోషించారు. ఆదిత్యా సర్పోత్దార్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని మాడాక్ ఫిల్మ్స్ సమర్పణలో దినేశ్ విజన్, అమర్ కౌశిక్ నిర్మించారు. ఈ సినిమా అక్టోబరు 21న విడుదల కానుంది. ఈ సందర్భంగా టీమ్ సోమవారం హైదరాబాద్‌లో ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సమావేశంలో హీరో ఆయుష్మాన్ ఖురానా మాట్లాడుతూ.. "మాడాక్ ఫిల్మ్స్ హారర్ కామెడీ యూనివర్స్ నుంచి వస్తున్న తర్వాతి చాప్టర్ 'థామ్మా'. బేతాళ్‌కి హెడ్ థామ్మా. రష్మికతో తొలిసారి కలిసి నటించడం చాలా ఆనందంగా ఉంది. నేను ప్రతి సినిమాకూ ఒక కొత్త కాన్సెప్ట్ ఉండేలా చూస్తుంటాను. ఈ సినిమా కాన్సెప్ట్ ప్రేక్షకులను అలరిస్తుంది. ఫస్ట్ టైమ్ ఇంత యాక్షన్ చేశాను. ఇలాంటి క్యారెక్టర్ చాలా కొత్తగా అనిపించింది" అన్నారు. రష్మిక మాట్లాడుతూ.. "మాడాక్ హారర్ కామెడీ ఫిలిమ్స్‌లో చాలా మంచి కాన్సెప్ట్ ఉంటుంది. కథకు చాలా ప్రాధాన్యత ఉంటుంది. పర్ఫార్మెన్స్ అమేజింగ్‌గా ఉంటాయి. అలాంటి సినిమా చేస్తున్నప్పుడు కచ్చితంగా నటీనటులపై ఎంతో బాధ్యత ఉంటుంది. ప్రతి సినిమాకూ కొత్త క్యారెక్టర్ చేయాలని ప్రయత్నిస్తుంటాను. ఈ సినిమాతోనూ ప్రేక్షకులను సర్ప్రైజ్ చేస్తానని భావిస్తున్నా" అని చెప్పింది

## అందాల విందు పంచేందుకు ప్యారడైజ్‌లోకి..

నాని హీరోగా దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిస్తున్న తాజాచిత్రం 'ది ప్యారడైజ్'. ఈ సినిమా చిత్రీకరణ ప్రస్తుతం హైదరాబాద్‌లో శరవేగంగా జరుపుకొంటోంది. ఇప్పటికే కొన్ని షెడ్యూల్స్ చిత్రీకరణ పూర్తి చేసిన టీమ్.. హీరోయిన్ విషయమై ఇప్పటివరకూ తుది నిర్ణయానికి రాలేదు. అందుకే హీరోయిన్ లేకుండా ఉండే సన్నివేశాల్ని ఇప్పటివరకూ చిత్రీకరించినట్లు సమాచారం.అయితే, నాని ఈ సినిమా హిట్‌తో పాన్ ఇండియా స్టార్ అయిపోవాలన్న సంకల్పంతో డైరెక్టర్ శ్రీకాంత్ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీర్చిదిద్దుతున్న ప్రాజెక్ట్ ఇది. అందుకే ఇందు లో కథానాయిక పాత్రకు తీసుకునే హీరోయిన్ విషయంలోనూ ఆచితూచి వ్యవహరిస్తారని, బాలీవుడ్ నుంచి స్టార్ హీరోయిన్‌ను ఎంపిక చేసుకుంటారని ఇప్పటివరకు అందరూ భావించారు కానీ, ఈ ప్రాజెక్టులో భాగమయ్యే హీరోయిన్ గురించిన సమాచారం తెలిసి అంతా ఆశ్చర్యానికి గురవుతున్నారు. ఎవరూ ఊహించని యంగ్ బ్యూటీని మేకర్స్ తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇందులో నాని సరనన నటించే అవకాశాన్ని యువ నాయిక కయాదు లోహార్‌కు కల్పించినట్లు సమాచారం

## ప్రేమించాలని డిసైడ్ అయితే యుద్ధం చేయాల్సిందే



రక్షిత్ అట్లూరి, కోమలి ప్రసాద్ జంటగా నటించిన చిత్రం 'శశివదనే'. ఈ సినిమాకు సాయి మోహన్ ఉబ్బన దర్శకత్వం వహించారు. ఏజీ ఫిల్మ్స్ కంపెనీ, ఎస్‌వీఎస్ స్టూడియోస్ బ్యానర్స్‌పై అహితేజ బెల్లంకొండ, అభిలాష్ రెడ్డి గోడల నిర్మిస్తున్నారు. అక్టోబర్ 10న విడుదల కానున్న ఈ మూవీ ట్రైలర్‌ను మేకర్స్ సోమవారం విడుదల చేశారు. ట్రైలర్‌ను గమనిస్తే.. 'గలగల పారే గోదావరి గట్టుతో కళకళలాడే అందమైన పల్లెటూరులో ఓ అమ్మాయిని చూడగానే తొలిచూపులోనే అబ్బాయికి ప్రేమ పుడుతుంది. ప్రేమ ఆ చూపుతో మొదలైంది.. కాలం బొమ్మలా ఆగిపోయిందిఆమెతో పాటే నా మనసు కూడా మాయమైంది' అనే డైలాగ్ హీరోయిన్‌ను హీరో ఎంత గాఢంగా ప్రేమిస్తున్నాడో తెలియజేస్తోంది. లంకలోని సీత కోసం రాముడు సముద్రాలు దాటినట్లు.. నీ సైకిల్ పాప కోసం నువ్వు ఈ గోదారి దాటుతున్నావన్నమాట' ఈ డైలాగ్ చూస్తే తన మనసుకు నచ్చిన ప్రేయసి కోసం హీరో గోదారి దాటి వెళ్లి అన్వేషిస్తాడని. దానికి తగినట్లుగానే సన్నివేశాలను చూపించారు. చివరకు హీరోయిన్ కనపడగానే హీరో పడే భావోద్వేగ సన్నివేశాలు ఆకట్టుకుంటున్నాయి.ఆడపిల్లలు మన జీవితంలోకి కోరికలతోను, ఆశలతోను రారురా.. జీవితంలో తోడుగా ఉంటామని భరోసాతో వస్తారు.. మనతో చెయ్యట్టుకుని ఏడడుగులు నడుస్తారు' 'నాకు ఊహ తెలియని వయసు నుంచి నా అనుకున్న బంధం నాన్న.. ఊహ తెలిసిన తర్వాత నా అనుకున్న బంధం మీరు' అంటూ హీరోయిన్‌కు హీరో తన ప్రేమను చెబితే, 'ఇంత ప్రేమ నా నుంచి ఎప్పటికీ దూరం కాదుగా రాఘవ' అంటూ హీరోయిన్ ప్రేమగా హీరోను రిక్వెస్ట్ చేసే సన్నివేశం ఇద్దరి మధ్య ఉన్న ప్రేమ గాఢతను తెలియజేస్తోంది.

## ప్రేమ ఆ చూపుతో మొదలైంది



రక్షిత్ అట్లూరి, కోమలి ప్రసాద్ జంటగా నటించిన చిత్రం 'శశివదనే'. ఈ సినిమాకు సాయి మోహన్ ఉబ్బన దర్శకత్వం వహించారు. ఏజీ ఫిల్మ్స్ కంపెనీ, ఎస్‌వీఎస్ స్టూడియోస్ బ్యానర్స్‌పై అహితేజ బెల్లంకొండ, అభిలాష్ రెడ్డి గోడల నిర్మిస్తున్నారు. అక్టోబర్ 10న విడుదల కానున్న ఈ మూవీ ట్రైలర్‌ను మేకర్స్ సోమవారం విడుదల చేశారు. ట్రైలర్‌ను గమనిస్తే.. 'గలగల పారే గోదావరి గట్టుతో కళకళలాడే అందమైన పల్లెటూరులో ఓ అమ్మాయిని చూడగానే తొలిచూపులోనే అబ్బాయికి ప్రేమ పుడుతుంది. ప్రేమ ఆ చూపుతో మొదలైంది..కాలం బొమ్మలా ఆగిపోయింది. ఆమెతో పాటే నా మనసు కూడా మాయమైంది' అనే డైలాగ్ హీరోయిన్‌ను హీరో ఎంత గాఢంగా ప్రేమిస్తున్నాడో తెలియజేస్తోంది. 'ప్రేమించాలని డిసైడ్ అయితే ఎన్నొచ్చినా యుద్ధం చేయాల్సిందే' అని హీరోకు తండ్రి చెప్పటం చూస్తే ప్రేమలో హీరోకు ఎదురైన సమస్య గురించి తెలుస్తుంది. ఈ చిత్రానికి సంగీతం: శరవణ వాసుదేవన్‌బీ నేపథ్య సంగీతం: అనుదీప్ దేవ్‌బీ కెమెరా: శ్రీసాయికుమార్ దారాబీ ఎడిటింగ్: గ్యారీ బీహెచ్.

## దసరా రోజు ధనపిశాచి విడుదల



టాలీవుడ్ హీరో సుధీర్ బాబు, బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హా ప్రధాన పాత్రలలో నటిస్తున్న మైథలాజికల్ థ్రిల్లర్ 'జటాధర'. ఈ పాన్-ఇండియా ద్విభాషా చిత్రానికి వెంకట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించారు. జీ స్టూడియోస్, ప్రేరణ అరోరా సమర్పిస్తున్న ఈ చిత్రానికి ఉమేశ్ కుమార్ బన్సాల్, శివిన్ నారంగ్, అరుణ అగర్వాల్, ప్రేరణ అరోరా, శిల్పా సింగ్హాల్, నిఖిల్ నందా నిర్మాతలు.పౌరాణిక ఇతివృత్తాలతో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో దివ్య ఖోస్లా, శిల్పా శిరోద్కర్, ఇంద్రకృష్ణ, రవి ప్రకాశ్, నవీన్ నేని, రోహిత్ పాఠక్, ఝాన్సీ, రాజీవ్ కనకాల, శుభలేఖ సుధాకర్ వివిధ పాత్రల్లో కనిపించనున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన టీజర్‌కు మంచి ఆదరణ లభించింది. ఇటీవల ఫస్ట్ ట్రాక్ గా రిలీజ్ అయిన 'సోల్ ఆఫ్ జటాధార'కూ మంచి స్పందన వచ్చింది.

## ఓజీ టికెట్ ధరలను వెంటనే తగ్గించండి




పవన్‌కల్యాణ్ హీరోగా నటించిన 'ఓజీ' సినిమా టికెట్ ధరల పెంపునకు అనుమతిస్తూ రాష్ట్ర హోంశాఖ అనుమతి ఇచ్చిన సంగతి తెలిసిందే. సెప్టెంబర్ 25న విడుదలైన ఈ సినిమా టికెట్లను తొలిరోజు నుంచే నిర్ణీత అదనపు ధరలకు విక్రయించుకునే వెసులుబాటు కల్పిస్తూ జీవో జారీ చేసింది.అయితే, తాజాగా ఆ జీవో రద్దయింది. ఈ మేరకు రాష్ట్ర పోలీసుశాఖ ప్రత్యేక జీవోను విడుదల చేసింది. తాజా ఆదేశాలను వెంటనే అమలుచేయాలని సింగిల్ స్క్రీన్లు, మల్టీప్లెక్స్ యాజమాన్యాలకు సూచించింది. ఈ సినిమా టికెట్ ధరల పెంపును హైకోర్టు సస్పెండ్ చేయడం.. ఆ తర్వాత పరిణామాలను జీవోలో పేర్కొంది.